ప్రో॥ యెనుముల చిరంజీవి
8985919087
8096949006
9133886993
YVR ఫామ్స్ నాటుకోళ్ళు & కౌజు పిట్టలు
హోల్‌సేల్ వ్యాపారం
అసిల్ నాటుకోడి పిల్లలు, కడక్‌నాథ్ గిన్నెకోడి, కౌజు పిట్టలు, టర్కీ పిల్లలు అమ్మబడును.
యూనియన్ బ్యాంక్ ఎదురు, పొన్నపల్లి, చెరుకుపల్లి (మం), బాపట్ల జిల్లా.
కె.వి.పి. కాలనీ ఎదురు, లాల్‌పురం రోడ్, చుట్టుగుంట, గుంటూరు.
పవర్ గ్రిడ్ ప్రక్కన, మటన్ షాపుల దగ్గర, నున్న, విజయవాడ.
ఆర్డరుపై డోర్ డెలివరి సౌకర్యం కలదు.

ప్రజా చైతన్యమే...
# లక్ష్యం
తెలుగు దినపత్రిక

లక్ష్యం విలేఖరులు కావలెను లక్ష్యం TV NEWS
లక్ష్యం దిన పత్రిక 13 వసంతాలు పూర్తిచేసుకొని14 వ వసంతంలో అడుగిడిన నేపధ్యంలో " తెలుగు రాష్ట్రాల్లో అపార అభిమానం పొంది ఎందరో పాఠకుల మానస పుత్రికగా వెలుగొందుతున్న లక్ష్యం తెలుగు దిన పత్రికకు"
తెలుగు రాష్ట్రాల్లో జిల్లా వారీగా బ్యూరో ఇంచార్జీలు కావలెను.
లక్ష్యం మాస పత్రికకు & లక్ష్యం టీవి కి జిల్లాలవారీగా బ్యూరో ఇంచార్జీలు కావలెను.
ప్రజా చైతన్యమే... లక్ష్యం తెలుగు దినపత్రిక
జనరల్ మేజర్, లక్ష్యం గ్రూప్ ఆఫ్ మీడియా
సంప్రదించవలసిన మొబైల్ నెంబర్: 7093410700

ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010
Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.
సంపుటి:1 సంచిక:246 గురువారం 30-10-2025 పేజీలు : 8 వెల: 3/-
LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only

## తుపాను బాధితులకు
# ముఖ్యమంత్రి పరామర్శ..




**అంబేద్కర్ కోనసీమ ,29 అక్టోబరు: (లక్ష్యం న్యూస్):** మొంథా తుపాను కారణంగా తీవ్రంగా నష్టపోయిన అంబేద్కర్ కోనసీమ జిల్లాలో సిఎం చంద్రబాబు పర్యటించారు. క్షేత్రస్థాయిలో బాధితులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకోవడంతో పాటు, హెలికాప్టర్‌లో ఏరియల్ సర్వే నిర్వహించి నష్టాన్ని అంచనా వేశారు. ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, ఎవరూ అధైర్యపడొద్దని ఆయన భరోసా ఇచ్చారు. పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి ముందుగా అల్లవరం మండలం ఓడలరేవులో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ ఆశ్రయం పొందుతున్న తుపాను బాధితులతో నేరుగా మాట్లాడి వారి యోగక్షేమాలను విచారించారు. ప్రభుత్వం ప్రకటించిన రూ.3 వేల తక్షణ ఆర్థిక సాయంతో పాటు, 25 కేజీల బియ్యం, నిత్యావసర సరుకులు తమకు అందాయని బాధితులు ముఖ్యమంత్రికి తెలిపారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు వారికి ధైర్యం చెప్పారు. ఈ పర్యటన సందర్భంగా చంద్రబాబు తన కాన్వాయ్ వాహనం నుంచి దిగి ఓ ఇన్నోవా కారులో బాధితులకు వద్దకు వెళ్లారు. నిరాశ్రయులుగా మారిన వారి వద్దకు వెళ్లేందుకు ఆయన ప్రోటోకాల్ ను కూడా పక్కనపెట్టారు. ఈ పర్యటన అనంతరం... అరగట్లపాలెం, బెండమూరులంక గ్రామాలకు వెళ్లి నీట మునిగిన పంట పొలాలను పరిశీలించారు. పొలాల్లోకి దిగి దెబ్బతిన్న వరి పంటను పరిశీలించి, రైతులతో మాట్లాడారు. తుపాను కారణంగా జరిగిన నష్టం వివరాలను రైతులు ఆయనకు వివరించారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి, వీలైనంత త్వరగా పంట నష్టం అంచనాలను పూర్తి చేసి, బాధితులకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. క్షేత్రస్థాయి పర్యటన అనంతరం సీఎం చంద్రబాబు హెలికాప్టర్‌లో ఏరియల్ సర్వే చేపట్టారు. కోనసీమతో పాటు బాపట్ల, కృష్ణా, ఏలూరు జిల్లాల్లో తుపాను వల్ల జరిగిన పంట నష్టం తీవ్రతను గగనతలం నుంచి పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు జారీ చేశారు.

## భారత్ -చైనా
# దేశాల మధ్య సైనిక చర్చలు

**ఢిల్లీ నుంచి**

భారత్ - చైనా సరిహద్దు ప్రాంతాల్లో శాంతిని నెలకొల్పడానికి రెండు దేశాల మధ్య సైనిక చర్చలు జరిగినట్లు విదేశాంగ శాఖ వెల్లడించింది. చుషుల్-మోల్డో సరిహద్దుల్లో ఈనెల 25న భారత్ భూభాగంలో చర్చలు జరిగినట్లు తెలిపింది. సమావేశంలో తీసుకున్న నిర్ణయాల్లో భాగంగా.. 7 ఘర్షణ పాయింట్ల నుంచి ఇరువైపులా.. సైన్యాన్ని పూర్తిగా తొలగించినట్లు అధికారులు పేర్కొన్నారు. ఐదు పాయింట్ల నుంచి.. పెట్రోలింగ్ పునఃప్రారంభమైందన్నారు. తూర్పు లడఖ్‌లోని సరిహద్దుల్లో ఉద్రిక్తత పూర్తిగా తగ్గిందని




విదేశాంగ శాఖ అధికారులు స్పష్టం చేశారు

# లొంగిపోయిన 21 మంది మావోలు...

**ఛత్తీస్‌గఢ్ నుంచి**

ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టు వ్యతిరేక కార్యాచరణలో భద్రతా బలగాలకు విజయం లభించింది. ఉత్తర బస్తర్ ప్రాంతంలో బుధవారం 21 మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. వీరిలో 13 మంది మహిళలు, 8 మంది పురుషులు ఉన్నారు. తమ వెంట తెచ్చిన ఏకే-47, ఇన్సాస్, ఎస్ఎల్ఆర్ వంటి 18 అత్యాధునిక ఆయుధాలను వారు పోలీసులకు అప్పగించారు. జంగిల్‌వార్ కాలేజీలో జరిగిన ఈ లొంగుబాటు కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. జనజీవన స్రవంతిలోకి వస్తున్న మావోయిస్టులకు రెడ్ కార్పెట్ పరిచి ఘన స్వాగతం పలికారు. పునరావాసం కల్పించి తిరిగి సమాజంలోకి ఆహ్వానించాలనే ప్రభుత్వ కొత్త వ్యూహానికి ఇది అద్దం పడుతోంది. బస్తర్ రేంజ్ ఐజీ సుందర్‌రాజ్ స్వయంగా లొంగిపోయిన వారికి రాజ్యాంగ ప్రతులను బహూకరించి, ప్రజాస్వామ్య వ్యవస్థలోకి వారిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఐజీ సుందర్‌రాజ్




మాట్లాడుతూ, "ఉత్తర బస్తర్ ప్రాంతానికి చెందిన 21 మంది నక్సలైట్లు లొంగిపోయారు. వారిని సమాజంలోని అన్ని వర్గాల తరఫున మేము స్వాగతిస్తున్నాం. ఇంకా మిగిలి ఉన్న మావోయిస్టులు కూడా హింసను వీడి జనజీవన స్రవంతిలో చేరాలని విజ్ఞప్తి చేస్తున్నాం. లొంగిపోయిన వారికి ప్రభుత్వ పాలసీ ప్రకారం రక్షణ కల్పిస్తాం. ఒకవేళ ఆయుధాలు వదిలిపెట్టకపోతే, భద్రతా బలగాలను ఎదుర్కోవాల్సి ఉంటుంది" అని స్పష్టం చేశారు.

## తుపాను బాధితులకు
# ఆర్థికసాయం

**అమరావతి,29 అక్టోబరు: (లక్ష్యం న్యూస్):** మొంథా తుపాను కారణంగా నిరాశ్రయులైన బాధితులను ఆదుకునేందుకు ఏపీ ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. తుపాను ప్రభావంతో పునరావాస కేంద్రాల్లో తలదాచుకుంటున్న వారికి తక్షణ ఆర్థిక సాయం అందించాలని ముఖ్య నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు పునరావాస కేంద్రాల్లో ఉన్న ప్రతి వ్యక్తికి రూ.1,000 చొప్పున, ఒక కుటుంబానికి గరిష్ఠంగా రూ.3,000 వరకు నగదు అందించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ విషయంపై విపత్తు నిర్వహణ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సాయిప్రసాద్ బుధవారం ఆదేశాలు జారీ చేశారు. పునరావాస కేంద్రాల నుంచి బాధితులు తమ ఇళ్లకు తిరిగి వెళ్లే సమయంలో ఈ నగదును నేరుగా అందించాలని స్పష్టం చేశారు. మూడు లేదా అంతకంటే ఎక్కువ మంది సభ్యులు ఉన్న కుటుంబాలకు రూ.3,000 సాయం అందుతుంది. ఈ తక్షణ సాయం బాధితుల రోజువారీ అవసరాలకు, అత్యవసర ఖర్చులకు ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు.

# హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ సుభేందు సామంత బాధ్యతలు స్వీకరణ



**అమరావతి,29 అక్టోబరు: (లక్ష్యం న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ సుభేందు సామంత బాధ్యతలు స్వీకరి ంచారు. ఈమేరకు బుధవారం నేలపాడులోని రాష్ట్ర హైకోర్టు మొదటి కోర్టు హాల్లో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ జస్టిస్ సుబేందుతో న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేయించారు. కలకత్తా హైకోర్టు నుండి జస్టిస్ సుభేందు ఎపి హైకోర్టుకు న్యాయమూర్తిగా బదిలీపై వచ్చారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తు లు,అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్,అడిషనల్ సొలిసిటర్ జనరల్ చల్లా ధనంజయ, హైకోర్టు బార్ అసోసి యేషన్ అధ్యక్షులు కె.చిదంబరం,ఎపి బార్ కౌన్సిల్ అధ్యక్షులు ఎన్.ద్వారకానాథ్ రెడ్డి అదనపు అడ్వకేట్ జనరల్ ఇ.సాంబశివ ప్రతాప్, డిప్యూటీ సొలిసిటర్ జనరల్ పొన్నారావు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.లక్ష్మీనారాయణ, హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ పార్థసారథి,పలువురు ఇతర రిజిస్ట్రార్లు,సీనియర్ న్యాయవాదులు,బార్ అసోసియేషన్,బార్ కౌన్సిల్ సభ్యులు మరియు హైకోర్టు ఉద్యోగులు,ఎపి లీగల్ సర్వీసెస్ అధారిటీ,ఎపి జుడీషియల్ అకాడమీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## 'మొంథా' తుపానుపై
# డిప్యూటీ సీఎం సమీక్ష..



**అమరావతి,29 అక్టోబరు: (లక్ష్యం న్యూస్):** మొంథా తుపాను ఆంధ్రప్రదేశ్ ని వణికిస్తోంది. తుపాను తీరం దాటినప్పటికీ, దాని ప్రభావంతో వివిద జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తుపాను ప్రభావిత ప్రాంతాల్లోని పరిస్థితిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. సహాయక చర్యలను ముమ్మరం చేయాలని, ప్రజలకు అండగా నిలవాలని ఆదేశాలు జారీ చేశారు. తుపాను పరిస్థితులపై పవన్ తన కార్యాలయ అధికారుల ద్వారా ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుంటున్నారు. ముఖ్యంగా తుపాను ప్రభావం ఎక్కువగా ఉన్న డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ, కృష్ణా, బాపట్ల, ప్రకాశం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, తిరుపతి జిల్లాల కలెక్టర్లతో ఉప ముఖ్యమంత్రి పేషీ అధికారులు మాట్లాడారు. ఈదురు గాలులు, కుండపోత వర్షాల కారణంగా జరిగిన నష్టంపై ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనేక ప్రాంతాల్లో చెట్లు కూలిపోయి విద్యుత్ తీగలపై పడటం, స్తంభాలు నేలకొరగడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిందని అధికారులు వివరించారు. దీనిపై స్పందించిన పవన్ కల్యాణ్, విద్యుత్ పునరుద్ధరణ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని ఆదేశించారు. తుపాను బలహీనపడినా భారీ వర్షాలు కొనసాగుతున్నందున, ప్రజలను సురక్షిత ప్రాంతాల్లోనే ఉంచాలని సూచించారు. పునరావాస కేంద్రాల్లో ఉన్నవారిని ఈ రోజు కూడా అక్కడే ఉంచి, వారికి ఆహారం, వసతి కల్పించాలని స్పష్టం చేశారు. ప్రకాశం జిల్లాలో గుండ్లకమ్మ, నెల్లూరు జిల్లాలో పెన్నా నదితో పాటు పలు వాగులు పొంగి ప్రవహిస్తున్నాయని, ఆయా ప్రాంతాల్లో ప్రజలను నిరంతరం అప్రమత్తం చేయాలని పవన్ సూచించారు. వర్షాలు తగ్గుముఖం పట్టిన వెంటనే పారిశుద్ధ్య కార్యక్రమాలపై దృష్టి సారించాలని, ప్రజలకు సురక్షితమైన తాగునీటిని సరఫరా చేసి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు

# అధికారులకు సిఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు



**హైదరాబాద్ 29 అక్టోబరు: (లక్ష్యం న్యూస్):** మొంథా తుపాను తీవ్ర వాయుగుండంగా మారి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. వాయుగుండం ప్రభావంపై సిఎం అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకుని, వారికి దిశానిర్దేశం చేశారు. వరి కోతల సమయం కావడంతో పాటు వివిద చోట్ల కళ్లాల్లో ధాన్యం ఆరబోసిన నేపథ్యంలో రైతులకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సిఎం ఆదేశించారు. ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాల్లోనూ తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. ఉమ్మడి ఖమ్మం, ఉమ్మడి వరంగల్, ఉమ్మడి నల్గొండ జిల్లాల్లో మొంథా తుపాను ప్రభావం అధికంగా ఉండగా, హైదరాబాద్ సహా ఇతర జిల్లాల్లోనూ భారీ వర్షాలు కురుస్తుండడంతో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

# అప్రమత్తంగా ఉండాలి

**అమరావతి,29 అక్టోబరు: (లక్ష్యం న్యూస్):** మొంథా తుపాను తీరం దాటిన నేపథ్యంలో, ప్రభావిత జిల్లాల్లో సహాయక చర్యలపై ఏపీ రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. తుపాను అనంతర పరిస్థితులపై విద్యా, ఐటీ శాఖల మంత్రి లోకేశ్ సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో హెూంమంత్రి అనిత, ప్రభుత్వ ప్రధాన



కార్యదర్శి కె.విజయానంద్, ఆర్టీజీఎస్ సెక్రటరీ కాటంనేని భాస్కర్ పాల్గొన్నారు. తుపాను నష్టం, సహాయక చర్యలపై లోకేశ్ అధికారులకు వివిద ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ, "రాబోయే 48 గంటల పాటు అధికారులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలి. తుపాను ప్రభావిత ప్రాంతాల్లోని గృహాలు, వాణిజ్య సముదాయాలకు వందశాతం విద్యుత్ సరఫరాను తక్షణమే పునరుద్ధరించాలి. భారీ వర్షాల కారణంగా రహదారులపై పేరుకుపోయిన మట్టి, బురదను తొలగించేందుకు అగ్నిమాపక శాఖ చర్యలు తీసుకోవాలి" అని ఆదేశించారు. పంట నష్టం అంచనాలను వెంటనే రూపొందించాలని, దెబ్బతిన్న పంటలను కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని లోకేశ్ సూచించారు. మొంథా తీవ్ర తుపాను కారణంగా సంభవించిన ప్రాణ నష్టం, దెబ్బతిన్న నిర్మాణాలపై పూర్తి నివేదిక అందించాలని కోరారు. వర్షాల ధాటికి దెబ్బతిన్న వంతెనలు, కల్వర్టులను నిరంతరం పర్యవేక్షించాలన్నారు. చెరువులు, కుంటలు, కాలువ గట్లను పటిష్టపరిచేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని దిశానిర్దేశం చేశారు. ముంపు ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని మంత్రి స్పష్టం చేశారు. "అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. పాముకాటుకు ఉపయోగించే యాంటీ వీనం ఔషధాలను అన్ని ఆసుపత్రుల్లో అందుబాటులో ఉంచాలి. ప్రజలకు సురక్షితమైన తాగునీటిని అందించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. తుపాను బాధితులు, మత్స్యకారులకు అవసరమైన నిత్యావసర సరకులను వెంటనే పంపిణీ చేయాలి" అని లోకేశ్ అధికారులను ఆదేశించారు

## భారత్-ఆస్ట్రేలియా
# మొదటి టీ20 వర్షం కారణంగా రద్దు

**(ఆస్ట్రేలియా నుంచి)**

భారత్, ఆస్ట్రేలియా మధ్య కాన్‌బెర్రాలోని మనుకా ఓవల్ వేదికగా జరగాల్సిన మొదటి టీ20 మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. హెూరాహెూరీగా సాగుతుందనుకున్న ఈ మ్యాచ్‌కు వరుణుడు అడ్డంకిగా మారాడు. ఆట నిలిచిపోయే సమయానికి భారత జట్టు పటిష్ట స్థితిలో ఉండటంతో అభిమానులు బాగా నిరాశకు గురయ్యారు. బుధవారం నాడు జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఆస్ట్రేలియా కెప్టెన్ మొదట ఫీల్డింగ్ ఎంచుకున్నాడు. దీంతో బ్యాటింగ్‌కు దిగిన టీమిండియాకు ఓపెనర్ అభిషేక్ శర్మ (14 బంతుల్లో 19) వేగవంతమైన ఆరంభాన్నిచ్చాడు. నాలుగు ఫోర్లతో దూకుడుగా ఆడిన అతను నాథన్ ఎల్లిస్ బౌలింగ్‌లో ఔటయ్యాడు. అనంతరం క్రీజులోకి వచ్చిన కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, మరో ఓపెనర్ శుభ్‌మన్ గిల్‌తో కలిసి స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. వీరిద్దరూ ఆసీస్ బౌలర్లపై ఎదురుదాడికి దిగారు. కేవలం 35 బంతుల్లోనే 62 పరుగుల అద్భుత




భాగస్వామ్యం నెలకొల్పారు. భారత ఇన్నింగ్స్ 9.4 ఓవర్ల వద్ద ఉండగా, స్కోరు 97/1 వద్ద వర్షం మొదలైంది. ఆ సమయంలో గిల్ (20 బంతుల్లో 37నా), సూర్యకుమార్ యాదవ్ (24 బంతుల్లో 39నా) క్రీజులో ఉన్నారు. వర్షం ఎంతకీ తగ్గకపోవడంతో, మైదానాన్ని పలుమార్లు పరిశీలించిన అంపైర్లు.. ఆటను కొనసాగించే పరిస్థితి లేదని నిర్ధారించి మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించారు. దీంతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో తొలి మ్యాచ్ ఫలితం తేలకుండానే ముగిసింది.

## తుపాను ప్రభావిత ప్రాంతాల్లో
# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**తాడేపల్లి:(లక్ష్యం న్యూస్):** మొంథా తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలు అప్రమతంగా ఉండాలని వైయస్ఆర్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి సూచించారు. తుపాను ముప్పు తగ్గే వరకు ప్రతి ఒక్కరూ సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని కోరారు. తుపాను సహాయ, పునరావాస చర్యల్లో ప్రజలకు వైయస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు



తోడుగా నిలవాలని వైయస్ జగన్ పిలుపునిచ్చారు.

# తుఫాన్ బాధితులందరికీ బాసటగా నిలుస్తున్నాం



**గుంటూరు అక్టోబర్ 29 లక్ష్యం ప్రతినిధి**

తుఫాన్ తో వీధిన పడిన పేదలందరికీ కూడు, గూడు, వసతి కల్పించి బాసటగా నిలుస్తున్నట్లు నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర ,నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ప్రకటించారు. స్థానిక కార్పొరేటర్లు దాసరి లక్ష్మి ,స్మిత పద్మజ, వరప్రసాద్ తదితరులతో కలిసి బుధవారం, బుడంపాడు లోని తుఫాన్ పునరావాస కేంద్రాన్ని పరిశీలించారు. పునరావాస కేంద్రంలో ఉన్న నిర్వాసితులను పరామర్శించారు. తామంతా అండగా ఉంటామని, అధైర్య పడవద్దని భరోసా ఇచ్చారు. త్రాగునీరు ,ఆహారం, వైద్య వసతి అందుతున్న విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా చిన్న పిల్లలు, గర్భిణీ స్త్రీలకు పాలు, బిస్కెట్లు ,ఇతర వైద్య సేవలు అందించాలని నోడల్ అధికారులను ఆదేశించారు. తుఫాన్ ప్రభావం తగ్గేవరకు బాధితులకు ఆశ్రయం కొనసాగుతుందని చెప్పారు. తుఫాన్ ప్రభావంతో విరిగిపోయిన చెట్లను, విద్యుత్తు తీగలను తొలగించి, ప్రజా జీవనానికి ఇబ్బందులు లేకుండా చూస్తున్నట్లు వెల్లడించారు. డ్రైవ్ , రోడ్ల సమస్యలను పరిశీలించారు. పరిష్కార చర్యలకు అధికారులను ఆదేశించారు. లోతట్టు కాలనీలు, మూడు వంతెనలు వద్ద ,కంకర గుంట ఆర్ యు బి వద్ద, నీరు నిలవకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. తుఫాన్ ప్రభావంతో ఎవరికీ, ఏ ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతున్నట్లు నగర మేయర్ రవీంద్ర, కమిషనర్ శ్రీనివాసులు ప్రకటించారు.ం

# గిద్దలూరు పట్టణం లోని సగిలేరు వాగు పరివాహక ముంపు ప్రాంతాల్లో గిద్దలూరు శాసనసభ్యుడు అశోక్ రెడ్డి పర్యటించారు.

## ఇటీవల ప్రాంతంలో కురిసిన భారీ వర్షాలతో వాగు ఉధృతంగా ప్రవహించి, తక్కువ ఎత్తులో ఉన్న గ్రామాలకు ముంపు ముప్పు ఏర్పడిన నేపథ్యంలో ప్రజల పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు.



**గిద్దలూరు అక్టోబరు 29**

ప్రజలతో ఎమ్మెల్యే మాట్లాడుతూ,గతంలో వాగు ఉధృతంగా వచ్చి ప్రజలకు ఇబ్బందులు కలిగిన విషయం మనందరికీ తెలిసిందే. అలాంటి పరిస్థితులు తిరిగి రాకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నాం. వాగు వచ్చే సూచనలు కనిపించిన వెంటనే సమాచారాన్ని అందిస్తాం. మీరు అప్రమత్తంగా ఉండండి. ఎవరూ భయపడవద్దు ం ప్రభుత్వం మీ వెంటే ఉంది. అవసరమైతే మిమ్మల్ని సురక్షిత ప్రాంతాలకు తరలిస్తాం అని భరోసా ఇచ్చారు. సగిలేరు అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, నిన్నటినుండి ప్రతి వీధి పర్యటిస్తూ వాగు ఉధృతి గురించి ప్రజలను అప్రమత్తం చేస్తున్నామన్నారు. గిద్దలూరు లో 3 చోట్ల పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలను కేంద్రాలకు తరలించామన్నారు. ఎమ్మెల్యేతో పాటు మున్సిపల్ కమిషనర్ రమణబాబు, తహసీల్దార్ ఆంజనేయ రెడ్డి, AM c బాలయ్య పాల్గొన్నారు.

# పట్టణంలోతట్టు ప్రాంతాలను పరిశీలించిన మునిసిపల్ చైర్మన్ షేక్ రఫాని



**చిలకలూరిపేట అక్టోబర్ 29 లక్ష్యం న్యూస్**

తుఫాన్ నేపథ్యంలోమాజీ మంత్రి, శాసనసభ్యులుప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు పట్టణంలో లోతట్టు ప్రాంతం వారికి పురపాలక సంఘం ద్వారా శాంతినగర్, జిడ్డు కాలనీ,ఓగేరువాగు రోడ్డు, పసుమర్రు,జాలి కాలనీ, జాగుపాలెం, రూతుడైక్మెంట్ కాలనీ, నందు 1500 మందికి అల్పాహారం ఏర్పాటు చేశారు. పట్టణంలోని శాంతినగర్, సంజీవ్ నగర్, అడ్డ రోడ్డు, ఎన్టీఆర్ కాలనీ నందు నీరు రోడ్లమీద నిలువున్నందున వాటిని తక్షణమే జెసిబి ద్వారా డ్రైనేజీలో మళ్లించరు. ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్.షేక్. రఫాని, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరిబాబుమున్సిపల్ డిఈ మున్సిపల్ ఏఈ లు పరిశీలించారు.

# పట్టణంలోనిజాగుపాలెందిగువయానాది కాలనీలో 40 కుటుంబాలకు జనసేన అండ

## నియోజకవర్గ జనసేన యువ నాయకులు మండలనేని చరణ్ తేజ చేతుల మీదుగా కూరగాయలు, దుప్పట్లు పంపిణి



**చిలకలూరిపేట అక్టోబర్ 29 లక్ష్యం న్యూస్**

పట్టణంలోని జాగుపాలెం ప్రాంతంలో నివసిస్తున్న సుమారు 40 కుటుంబాలకు నియోజకవర్గ జనసేన నాయకులు పెద్ద మనసుతో అండగా నిలిచారు. జనసేన యువ నాయకులు మండలనేని చరణ్ తేజ చేతుల మీదుగా రూ. 20,000 విలువ గల కూరగాయలు మరియు దుప్పట్లను వారికి పంపిణీ చేశారు.శీతాకాలం మరియు నిత్యావసరాల కొరతను దృష్టిలో ఉంచుకుని, చరణ్ తేజ స్వయంగా ప్రతి ఇంటి వద్దకు వెళ్లి వారికి దుప్పట్లు, కూరగాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజా రమేష్, జన సైనికులు పాల్గొన్నారు.సేవే లక్ష్యంగా జనసేన పార్టీ ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని నేతలు ఈ సందర్భంగా తెలియజేశారు. నిరుపేద కుటుంబాలకు చేసిన ఈ సహాయాన్ని జాగుపాలెం వాసులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో 25 వార్డు కౌన్సిలర్ తోట నాగలక్ష్మి, సురేష్, జన సైనికులు, వీర మహిళలు తదితరులు ఉన్నారు.

# వరద ప్రాంతాలలో ఎస్ఐ శివరామకృష్ణ సహాయక చర్యలు

## ప్రజలకు రాకపోకలు సులభతరం చేసేందుకు దగ్గరుండి తొలగింపు పనులను పర్యవేక్షణ

**యడ్లపాడు అక్టోబర్ 29 లక్ష్యం న్యూస్**

యడ్లపాడు నుండి జగ్గాపురం వెళ్లే రహదారిపై ఇటీవల కురిసిన భారీ వర్షాలువీచిన ఈదురు గాలుల కారణంగా విరిగిపడిన చెట్లు మరియు కరెంట్ పోల్స్‌ను ఎస్ఐ టి. శివరామకృష్ణ దగ్గరుండి తొలగించారు. రోడ్డుకు అడ్డంగా పడిన చెట్లు, పోల్స్ వల్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడగా, విషయం తెలుసుకున్న ఎస్ఐ శివరామకృష్ణ వెంటనే స్పందించారు.పోలీస్ సిబ్బంది మరియు స్థానిక పంచాయతీ సిబ్బందిని సమన్వయం చేసుకొని, ఆయన స్వయంగా సహాయక చర్యలను పర్యవేక్షించారు. పెద్ద పెద్ద చెట్ల కొమ్మలను, విరిగిపోయిన వాటిని తొలగించే పనులలో ఆయన చురుకుగా పాల్గొన్నారు.

**తుఫాను నేపథ్యంలో ఐదు కుటుంబాల సురక్షిత ప్రాంతానికి తరలింపు.**





మండల పరిధిలోని యడ్లపాడు నుండి నాదెండ్లకు వెళ్లే దారిలో బ్రిడ్జి పక్కన ఉన్న సుబాబుల్ కొట్టడానికి వచ్చిన ఐదు కుటుంబాల పరిస్థితిని ఎస్ఐ టి. శివరామకృష్ణ పరిశీలించారు. తుఫాను ప్రభావంతో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్న నేపథ్యంలో ప్రమాదం సంభవించే అవకాశం ఉండటంతో ఆయన తక్షణ చర్యలు తీసుకున్నారు. వీఆర్వో జగన్ మోహన్ రావు ఆధ్వర్యంలో ఆ కుటుంబాలకు భోజన సదుపాయం కల్పించి, వారిని సురక్షిత ప్రాంతమైన నాదెండ్ల హై స్కూల్‌కు తరలించారు.

# ప్రకృతి విపత్తుల నుంచి ప్రజల్ని కాపాడటంలో చంద్రబాబు తర్వాతే ఎవరైనా: మాజీమంత్రి ప్రత్తిపాటి



- ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ మొంథా తీవ్రతను పర్యవేక్షిస్తూ, రాష్ట్రప్రజలకు చిన్న ఇబ్బంది లేకుండా పనిచేస్తున్నారు.
- పట్టణ మరియు శివారు ప్రాంతాల్లో పర్యటించి సుగాలీ కాలనీ ప్రాంతవాసుల్ని పునరావాస కేంద్రానికి తరలించిన ప్రత్తిపాటి.
- బస్సులు ఏర్పాటుచేసి ప్రజల్ని సురక్షితంగా సమీపంలోని పాఠశాలలకు తరలించి, భోజన వసతి కల్పించిన ప్రత్తిపాటి.

**చిలకలూరిపేట అక్టోబర్ 29 లక్ష్యం న్యూస్**

నియోజకవర్గంలో మొంథా తుపాను తీవ్రత దృష్ట్యా మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పట్టణంలో క్షేత్రస్థాయిలో పర్యటించి, ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. వివిధ విభాగాల అధికారులు.. కూటమి నాయకులు, టీడీపీ శ్రేణులు.. అనుబంధ విభాగాల సభ్యులతో కలిసి 25వ వార్డు (జాగుపాలెం), 28వ వార్డు (కొండ్రుపాడు), సుగాలి కాలనీల్లో పర్యటించారు. సుగాలి కాలనీ, చుట్టుపక్కల ప్రాంతాల్లోని ప్రజల్ని సమీపంలోని మున్సిపల్ పాఠశాలకు బస్సుల్లో తరలించే ఏర్పాట్లు చేసిన ప్రత్తిపాటి.. ప్రజలకు స్వయంగా ఆహారం అందించి వారికి ధైర్యం చెప్పారు.

**తమకు ఏ కష్టం రాకుండా చంద్రబాబు చూసుకుంటాడన్న ధైర్యంతో ప్రజలున్నారు..**

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని, ప్రభుత్వం.. అధికార యంత్రాంగం తుపాను పరిస్థితుల్ని ఎదుర్కోవడానికి సర్వ సన్నద్ధంగా ఉందని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్, మంత్రులు ఎప్పటికప్పుడు తుపాను తీవ్రతను గమనిస్తూ, ఆర్టీజీఎస్ ద్వారా ప్రజలకు అందాల్సిన సేవలు. సమస్యల పరిష్కారానికి తీవ్రంగా శ్రమిస్తున్నారని ప్రత్తిపాటి చెప్పారు. ముఖ్యమంత్రితో పాటు ఉపముఖ్యమంత్రి కూడా మొంథా తీవ్రతపై సమీక్షించి, అధికారులకు సూచనలు, సలహాలు అందిస్తున్నారన్నారు. ప్రజలకు కష్టమొస్తే చంద్రబాబు నాయుడు ఒక్కక్షణం కూడా ఆలస్యం చేయరని, గతంలో రాష్ట్రంలో సంభవించిన ప్రకృతి విపత్తులను ఎంత సమర్థవంతంగా ఎదుర్కొన్నారో తెలిసిందేనని, వాటి బారి నుంచి రాష్ట్రాన్ని, ప్రజల్ని కాపాడటంలో ఆయన తర్వాతే ఎవరైనా అని ప్రత్తిపాటి తెలిపారు. రాష్ట్రానికి, ప్రజలకు అండగా నిలిచే నాయకుడు ఉండగా ఎవరికీ ఏ కష్టం రాదని, ఆ నమ్మకం, ధైర్యంతోనే ఏపీ ప్రజలు నేడు మొంథా సంగతి చంద్రబాబు చూసుకుంటాడని ధీమాగా ఉన్నారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. స్థానిక యంత్రాంగం ఈ రాత్రి మరింత అప్రమత్తంగా ఉండాలని, తుపాను తీరాన్ని సమీపించినందున ప్రభావం అధికంగా ఉంటుందని ప్రత్తిపాటి సూచించారు. అర్ధరాత్రి కూడా ప్రజలకు అందుబాటులో ఉండి.. వారికి ఏ కష్టం రాకుండా చూద్దామని ప్రత్తిపాటి పిలుపునిచ్చారు. ప్రత్తిపాటి వెంట జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి బాబు, డిఇ అబ్దుల్ రహీమ్, మున్సిపల్ అధికారులు, టీడీపీ నాయకులు, వార్డు నాయకులు తదితరులున్నారు.

# పునరావాస కేంద్రాల్లో ప్రభుత్వం తరుపు సహాయ సహకారాలు అందిస్తున్న మండల అధ్యక్షులు వంగా సాంబి రెడ్డి


**కొల్లిపర అక్టోబర్ 29 (లక్ష్యం న్యూస్)**

మండలంలోని వల్లభాపురం గ్రామం నందు మొంథా తుఫాను ప్రభావిత ప్రాంతం అయినందున వల్లభాపురం గ్రామంలో పునరావాస కేంద్ర ఏర్పాటు చేయడమైనది. సదరు పునరావాస కేంద్రంకు లోతట్టు ప్రాంతాల ప్రజలు, పూరి ఇళ్లల్లో నివసించే వారు , అత్యవసర వైద్యం అందించవలసిన వారు, వృద్ధులను మరియు సహాయం అందవలసిన వారినందరిని తరలించటమయినది.సదరు పునరావాస కేంద్రం నందు ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా అల్పాహారం, మధ్యాహ్న భోజనం, పాలు, బిస్కెట్స్, రాత్రి భోజనం, త్రాగు నీరు ఏర్పాటు చేయడమైనది. పునరావాస కేంద్రం నందు జనరేటర్స్, మరుగుదొడ్లు, పారిశుధ్య ఏర్పాట్లు చేయడమైనది. మరియు మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయడమైనది. ఈ పునరావాస కేంద్రం నందు ఏర్పాట్లును తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మరియు దుగ్గిరాల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ వంగా సాంబి రెడ్డి , గ్రామ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు విప్పల రమేష్ రెడ్డి , నీటి సంఘం అధ్యక్షులు బొట్ట శ్రీరాములు రెడ్డి మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కొల్లిపర మండలం స్పెషల్ ఆఫీసర్ , తహశీల్దార్ జి.సిద్ధార్థ , MPDO వి.విజయలక్ష్మి , VRO , పంచాయతీ కార్యదర్శి మరియు సచివాలయం సిబ్బంది అందరూ నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజలకు ఎటువంటి అసౌకర్యం లేకుండా చేయటమయినది.



# అన్నదాతకు తీరని నష్టం మిగిల్చిన మొంథా తుఫాన్







**కొల్లిపర అక్టోబర్ 29 (లక్ష్యం న్యూస్)**

మండలంపై తీవ్ర ప్రభావం చూపిన మొంథా తుఫాన్ అన్నదాతలకు తీరని నష్టాన్ని మిగిల్చింది. మరో 15 రోజుల్లో చేతికి వస్తుంది అనుకున్న వరి పంట నేల పాలయింది. వర్షం, ఈదురుగాలుల తాకిడికి వరి వంట నేలకు ఒదిగినట్లు రైతుల ఆవేదన వ్యక్తం చేశారు. తుఫాను ప్రభావంతో వేస్తున్న ఈదురు గాలులకు అరటి, బొప్పాయి, పసుపు, తమలపాకు, కూరగాయలు, కంద వంటి వాణిజ్య పంటలకు తీరని నష్టం వాటిల్లినట్లు రైతుల ఆవేదన వ్యక్తం చేశారు.

మొంథా తుఫాన్ ప్రభావం వల్ల సంభవించినటువంటి ఈదురు గాలులు దాటికి హనుమాన్ పాలెం లో గత 70 సంవత్సరాల నుండి ఉన్నటువంటి చింతచెట్టు ఒకటి, అత్తోట, చివలూరు గ్రామాల మధ్య రెండు చెట్లు నేలకు ఒదిగాయి. వాటిని రిస్క్యూ బృందం సహాయంతో తొలగించారు. భారీ వర్షాలు నేపథ్యంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు సహాయక చర్యలలో పాల్గొన్నారు. ఈ సహాయక చర్యలలో భాగంగా పునరావాస కేంద్రాలలో ఏర్పాటుచేసిన భోజనం, వసతి, వైద్యం కు సంబంధించిన కార్యక్రమాన్ని తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షులు వంగా సాంబి పర్యవేక్షించారు.

# ఉమ్మడి జిల్లా జడ్పీ సర్వసభ్య సమావేశం వాయిదా

**గుంటూరు అక్టోబర్ 29 లక్ష్యం ప్రతినిధి**

కోరం లేక ఉమ్మడి గుంటూరు జిల్లా సర్వ సభ్య సమావేశం వాయిదా వేస్తున్నట్లు జడ్పీ చైర్ పర్సన్ కత్తెర క్రిస్టినప్రకటించారు. త్వరలో సమావేశం తేదీని వెల్లడిస్తామని ఆమె తెలిపారు. బుధవారం జరగాల్సిన సర్వసభ్య సమావేశం కోరం లేకపోవడంతో ,వాయిదా వేయాల్సి వచ్చిందని అన్నారు. బుధవారం జెడ్పి సమావేశ మందిరంలో సర్వసభ్య సమావేశానికి ఆమె హాజరయ్యారు. తుఫాన్ నేపథ్యంలో పలువురు జడ్పిటిసిలు , ఎంపీపీలు, అధికారులు హాజరు కాలేకపోవడంతో సమావేశం వాయిదా వేయాల్సి వచ్చింది అని క్రిస్టిన తెలిపారు .కొద్దిమంది మాత్రమే సభ్యులు హాజరయ్యారు.జడ్పీ మందిరంలో సుమారు గంట వరకు వేచి చూశామని, సమావేశం నిర్వహించేందుకు అవసరమైన కోరం లేకపోవడంతో, తుదకు వాయిదా వేసినట్లు జడ్పీ చైర్ పర్సన్ క్రిస్టినా ప్రకటించారు.త్వరలో జరగబోయే సర్వసభ్య సమావేశంలో ప్రస్తుత అజెండాలోని అంశాలతో పాటు నూతనంగా తుఫాన్ ప్రభావిత అంశాలను కూడా అజెండాలో చేర్చి చర్చిస్తామన్నారు. అలాగే జడ్పీ కి రావాల్సిన ఆదాయ వనరుల పైన ప్రత్యేక అజెండాను చర్చించడం జరుగుతుందని క్రిస్టిన వివరించారు.



ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక
గురువారం 30-10-2025

# నష్టపోయిన కౌలు రైతులకు పంటల బీమా పరిహారం చెల్లించాలి

**భూపేంద్ర సింగ్ హుడా కమిటీ సిఫార్సులు అమలు చేయాలి.**

**ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకులు డిమాండ్.**



**దెందులూరు, అక్టోబర్ 29(లక్ష్యం):**
మొంథా తుఫాన్ వలన నష్టపోయిన కౌలు రైతులకు పంటల బీమా పరిహారం చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు, జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం దెందులూరు మండలంలోని సత్యనారాయణపురం, ఉంగ్రాజవరం గ్రామాలలో పర్యటించి తుఫాను ప్రభావిత పంటలను పరిశీలించారు. నేల వాలిన వరి పంటను పరిశీలించి నష్టం వివరాలను రైతులను, కౌలు రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కట్టా భాస్కరరావు, కె. శ్రీనివాస్ మాట్లాడుతూ తుఫాను వలన పంటలు నష్టం జరిగి కౌలు రైతులు,పేద రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎకరాకు వరికి రూ.30 వేలకు పైగా రైతులు పెట్టుబడి పెట్టారని, పాలు పోసుకుని గింజ తయారయ్యే దశలో తీవ్ర నష్టం జరిగిందని చెప్పారు. పెట్టిన పెట్టుబడి వచ్చే పరిస్థితి లేదన్నారు. పంట నష్టాల నమోదులో కౌలు రైతులకు అన్యాయం జరుగుతోందని విమర్శించారు. పంట నష్టాల నమోదు వెంటనే చేపట్టాలని కోరారు. పంటల బీమా పథకం వర్తింపజేసి ప్రీమియం చెల్లింపుతో నిమిత్తం పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. భూపేంద్ర సింగ్ హుడా కమిటీ సిఫారసులు అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు సున్నా వెంకట్రావు, కౌలు రైతులు అనకాపల్లి శ్రీనివాసరావు, ఎం శివకృష్ణ,వి.ఫణీంద్ర, ఎ.అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# తుఫాన్ అనంతరం కూడా అప్రమత్తంగా అధికార యంత్రాంగం

**గుంటూరు అక్టోబర్ 29 లక్ష్యం ప్రతినిది**
తుఫానుకు ముందు, అనంతరం కూడా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా, జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉందని జిల్లా కలెక్టర్ అన్సారి యప్రకటించారు. మంగళవారం రాత్రంతా ,జిల్లా కమాండ్ కంట్రోల్ రూమ్ లో ,తుఫాన్ ప్రభావిత పరిస్థితిని పర్యవేక్షించారు .అనంతరం ఆమె అధికారులతో కలిసి బుధవారం కూడా ,జిల్లాలోని తుఫాన్ ప్రభావిత ప్రాంతాలను పరిశీలించి, ప్రజలకు రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులకు దిశా నిర్దేశం చేశారు. తొలుత ఫిరంగిపురం మండలం పొనుగుపాడు వాగువద్ద నీరు నిలిచి రాకపోకలు స్తభించడంతో ,అక్కడికి వెళ్లిన కలెక్టర్ ,పరిస్థితిని చక్కదిద్దారు. అనంతరం గుంటూరు రూరల్ ప్రాంతంలోని గొర్ల వారి పాలెం లో కొండవీటి వాగు నుండి ప్రవహిస్తున్న నీటితో ,రోడ్డుపై రాకపోకలు నిలిచి ఇబ్బందులు ఏర్పడ్డాయి. అక్కడ పరిస్థితిని చక్కదిద్దారు .అలాగే మేడికొండూరు కాలనీ వాగువద్ద ,నిండా నీరు నిలిచిపోవడంతో ప్రమాదకర పరిస్థితిఏర్పడ్డాయి .ప్రజలకు ఇబ్బంది తలెత్తకుండా, చర్యలకు అధికారులను కలెక్టర్ అప్రమత్తం చేశారు. అలాగే పెదనందిపాడు మండలం ,అభినేని గుంట పాలెం రోడ్డుపై నీరు ప్రవహిస్తుండడంతో అక్కడ పరిస్థితిని పర్యవేక్షించారు. పరిష్కార చర్యలకు ఆదేశించారు .అలాగే జిల్లాలోని తెనాలి ,మంగళగిరి తదితర ప్రాంతాల్లో విరిగిన చెట్లను, తెగిన విద్యుత్తు తీగలను తొలగించాల్సిందిగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు .తాటికొండ మండలం లం గ్రామంరోడ్డు వద్ద నీరు ప్రవహిస్తుండడంతో ప్రమాదాలు జరగకుండా అధికారులను అప్రమత్తం చేశారు .అనంతరం జిల్లా కేంద్రంలోని కమాండ్ కంట్రోల్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఎప్పటికప్పుడు సహాయక చర్యలను చేపట్టవలసిందిగా వివిధ శాఖల



అధికారులకు సూచించారు. పునరావాస కేంద్రాల్లో నిర్వాసితులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని నోడల్ అధికారులను ఆదేశించారు.

# తుఫాను వల్ల ఆస్తిప్రాణ నష్టం జరగకుండా నిరంతరం పర్యవేక్షించిన అధికార యంత్రాంగం

**తెనాలి అక్టోబరు28(లక్ష్యంన్యూస్)**
మోందా తుఫాను కారణంగా తెనాలి పట్టణంలో ఎటువంటి , ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా అధికార యంత్రాంగం నిరంతర పర్యవేక్షణ చేసింది. మున్సిపల్ కమిషనర్ అప్పలనాయుడు ఇంజనీరింగ్, విద్యుత్, సానిటేషన్, ఇతర శాఖల అధికారులతో కలిసి మంగళవారం రాత్రి అంతా పర్యవేక్షించారు. నారాకోడూరు రోడ్లో పడిపోయిన చెట్లను తొలగించారు. మార్కెట్ యార్డ్ ఎదురు కరెంటు తీగలపై చెట్టు పడిపోవటంతో సిబ్బంది చేత వెంటనే చెట్టును తొలగించే చర్యలు కమిషనర్ చేపట్టారు. తదనంతరం విద్యుత్తును పునరుద్ధరించే పనులు నిర్వహించారు. పలుచోట్ల



తెగిపడ్డ కరెంటు తీగలను సరిచేసి విద్యుత్తు సరఫరా జరిగేలా విద్యుత్ ఏ.డి.ఈ. చర్యలు తీసుకున్నారు. తుఫాను తీరం దాటే సమయంలో గాలుల ఉధృతి వర్ష ప్రభావం వల్ల ఎటువంటి నష్టం జరగకుండా పర్యవేక్షణతో పాటు సహాయ చర్యలు చేపట్టేందుకు రాత్రి అంతా అధికారులను సమన్వయం చేసుకుంటూ కమిషనర్ అప్పలనాయుడు ఇతర అధికారులతో కలిసి పర్యటించారు. కాగా బుధవారం ఉదయం నాజర్ పేట లోని ఎన్విఆర్ కన్వెన్షన్ హాల్ సమీపంలో భారీ చెట్టు కూలిపోవటంతో దాన్ని తొలగించే చర్యలు చేపట్టారు.అదే సమయంలో ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ సిబ్బంది కూడా విద్యుత్ తీగలని పునరుద్ధరించి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు.

# నియోజకవర్గం లోని వరద ప్రాంతాల్లో కలెక్టర్ పర్యటన

**చిలకలూరిపేట అక్టోబర్ 29 లక్ష్యం న్యూస్**
మొంథా తుఫాన్ ప్రభావంతో పల్నాడు జిల్లాలో నమోదైన భారీ వర్షాల నేపథ్యంలో చిలకలూరిపేట నియోజకవర్గంలోని వరద ప్రభావిత ప్రాంతాలను బుధవారం జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్ల, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావుతో కలిసి పర్యటించారు.కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా సగటు వర్షపాతం 86 శాతం నమోదైందని తెలిపారు. చిలకలూరిపేట పురుషోత్తమపట్నంలో 200 మిల్లీమీటర్లు, ఎడ్లపాడు మండలంలో 170 మిల్లీమీటర్లు, నాదెండ్ల మండలంలో 130 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు వివరించారు.జిల్లాలో ప్రస్తుతం 22 చోట్ల వాగులు పొంగిపొర్లుతున్నాయని, వాహనాలను ట్రాఫిక్ డైవర్షన్ చేసి సురక్షితంగా తరలిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం వర్షపాతం తగ్గిందని, అధికారులు మూడు రోజులుగా నిరంతరంగా ఫీల్డ్‌లో పనిచేస్తూ పరిస్థితిని నియంత్రణలో ఉంచారని ఆమె వివరించారు.చిలకలూరిపేట పట్టణంలో అధికారులు సమన్వయంతో పనిచేయడం వల్ల నీటి మిగులు త్వరగా బయటికి వెళ్లిందని, నీరు తగ్గిన తర్వాత పట్టణంలో శానిటేషన్ కార్యకలాపాలు వెంటనే ప్రారంభిస్తామని తెలిపారు. ఈ తుఫాన్ ప్రభావంతో ఎవరికి ఎటువంటి ప్రమాదాలు జరగలేదని కలెక్టర్ స్పష్టం చేశారు.జిల్లాలో సుమారు 4,000 హెక్టార్ల వ్యవసాయ భూములు నీటమునిగిపోయినట్లు నమోదు అయిందని తెలిపారు. ప్రస్తుతం పంటచేలలో నీరు నిల్వ ఉంటే పంటలకు ప్రమాదం ఉంటుందని, లేనిపక్షంలో నష్టం పెద్దగా ఉండదని కలెక్టర్ వివరణ ఇచ్చారు. ముఖ్యంగా మిర్చి, పత్తి వంటి పంటలకు నీరు ఎక్కువగా నిలిచిన ప్రదేశాల్లో నష్టం సంభవించే అవకాశం ఉన్నదన్నారు. పంటలపై పూర్తి సమాచారం రేపటికి లభిస్తుందని కలెక్టర్ కృత్తికా శుక్ల వెల్లడించారు. అనంతరంయడ్లపాడు మండలం తిమ్మాపురం పరిధిలోని 16వ నెంబరు జాతీయ రహదారి బైపాస్ అండర్ పాస్ వంతెన వద్ద భారీగా వర్షపు నీరు వచ్చి చేరింది ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల యడ్లపాడు తహసిల్దార్ జె విజయశ్రీ,ఎంపీడీవో బి హేమలత దేవి ఎస్ఐ



శివరామకృష్ణ గ్రామపంచాయతీసర్పంచ్ పుల్లగూర ప్రభావతితో కలిసి పరిశీలించి హైవే అధికారులను సత్వరమే నీటి నిలువ లేకుండా డ్రైనేజ్ ద్వారా తొలగించాలని ఆదేశించారు ఎట్టి పరిస్థితుల్లోనూ గ్రామ పట్ట పొలాల్లోకి వెళ్లకుండా చూడాలని హెచ్చరించారు కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు ఆయా గ్రామ ప్రజలు ఉన్నారు.

# రైతాంగానికి కష్టాన్ని నష్టాన్ని మిగిల్చిన తుఫాన్

**తెనాలి అక్టోబరు29(లక్ష్యంన్యూస్)**
ఆరుగాలం కట్టించి పండించిన పంట చేతికందే సమయానికి తుఫాను రూపంలో రైతులకు తేరుకోలేని నష్టాన్ని, కష్టాన్ని మిగిల్చింది.లక్షల రూపాయలు పెట్టిన పెట్టుబడి మొంథా తుఫాన్ లో కొట్టుకుపోవడంతో రైతులు దిక్కులేని స్థితిలో ఉన్నారు. తెనాలి నియోజకవర్గంలోని తెనాలి,కొల్లిపర మండలాలో దెబ్బతిన్న అరటి,కంద,వరిపంటలకు తీవ్ర-నష్టంజరిగిందని రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు.పంటదెబ్బ తిన్న పొలాలను అదికారులు పరిశీలించి వివరాలు సేకరించి రైతులను అదుకోవాలన్నారు.మొంథా తుఫాన్ కారణంగా వాణిజ్య పంటలు, కూరగాయ పంటలు పూర్తిగా పడిపోయి రైతుకు తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి. మరోవైపు పాలు పోసుకునే దశలో ఉన్న వరి పొలాలు తుఫాను ప్రభావంతో పంటకు తీవ్ర నష్టం వాటిల్లింది. తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతులు అల్లాడుతున్నారు. మొదటి నుంచి ఖరీఫ్ సీజన్లో వర్షాలు కారణంగా దెబ్బ మీద దెబ్బ పడి నష్టాలపాలు అయ్యామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నారుమడి వేసిన నుండి తమకి ఈ కష్టాలు తప్పడం లేదని రైతులు వాపోయారు. మరోవైపు వాణిజ్య పంటల రైతులు కూడా లక్షల్లో పెట్టిన పెట్టుబడి అంతా తుఫాను కారణంగా కొట్టుకుపోయిందని చెప్పారు. పసుపు, తమలపాకు,కంద, అరటి పంటలు, కూరగాయల పంటలుపూర్తిగా దెబ్బ తిన్నాయని, ఇప్పటికే లక్షలు పెట్టుబడి పెట్టామని మరల పంట వేసే పరిస్థితి తమకు లేదని రైతులంటున్నారు. కూటమి ప్రభుత్వం తమని



ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులతో మాట్లాడి పంట నష్టాన్నిఅంచనా వేసి రైతులకు నష్టపరిహారం అందించాలని రైతులు కోరుతున్నారు. తుఫాను రైతులకు తీరని నష్టాన్ని మిగిల్చిందని.ప్రభుత్వం పంట నష్టం అంచనా వేసి రైతాంగాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ప్రభుత్వం నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**తెనాలి అక్టోబరు29(లక్ష్యంన్యూస్)**



మొంధా తుఫాన్ కారణంగా నష్టపోయిన వరి పొలాల ను క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతాంగాన్ని ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివ సాంబిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ఐతానగర్ ,నేలపాడు, తేలప్రోలు గ్రామాల్లో నేల వాలిన వరి పొలాలను రైతులతో కలసి పరిశీలించి నష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు. తేలపోలు రైతు వేజెండ్ల రోశయ్య, నేలపాడు రైతు విరాట్ ఏడుకొండలు, హయ్యర్ పేట రైతు వంపుగుళ్ళ సుమంత్ లు మాట్లాడుతూ ఎకరానికి 30వేల రూపాయలు ముందస్తు కవులు చెల్లించి మరో పాతిక 30వేల రూపాయలు పెట్టుబడి పెట్టామని ఇప్పుడు పాలు పోసుకునే దశలో తుఫాన్ కారణంగా వరి పైరు నూటికి 70 శాతం నేల వాలిందని ఆవేదన చేసారు. ఈ పరిస్థితుల్లో పంట ఎంతవరకు చేతికి వస్తుందో చెప్పలేమని ఆవేదన వ్యక్తంచేశారు.ఈసందర్భంగా శివసాంబిరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ ఈ సంవత్సరం ఖరీఫ్లో రెండుసార్లు ఎదబెట్టాల్సిన పరిస్థితి వచ్చిందని దీనివలన ఎకరానికి 15వేల రూపాయలు ఖర్చయిందని ఎరువులు సకాలంలో అందక బ్లాక్ మార్కెట్లో కొనుగోలు చేయాల్సి వచ్చిందని,తుఫాన్ కారణంగా నష్టపోయిన ప్రతి ఎకరాను క్షేత్రస్థాయిలో అధికారులు పరిశీలించి ఎకరంకు 25వేలు,అరటి పసుపు కూరగాయ తోటల కు50 వేల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లంక రత్నం మేకల భాస్కరరావు,రావూరి నాగ గోపి, వేజండ లోకయ మహేష్, పోట్లూరి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# పేటలో పునరావాస కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ కృతికా శుక్లా.







**చిలకలూరిపేటఅక్టోబర్ 29లక్ష్యం న్యూస్**
పట్టణంలోని సుగాలి కాలనీ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఏర్పాటైన పునరావాస కేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా పరిశీలించారు. కేంద్రంలో తాత్కాలికంగా ఆశ్రయం పొందిన వారికి అందిస్తున్న సౌకర్యాలపై ఆమె వివరాలు,మౌలిక వసతులు, శానిటేషన్, తాగునీటి సరఫరా, విద్యుత్ వంటి అంశాల్లో అధికారులు చేపడుతున్న చర్యలను పరిశీలించి,మరిన్ని తోడ్పాట్లు అందించాలంటూ ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ కేంద్రంలో ఉన్న పిల్లలకు బిస్కెట్లు ప్యాకెట్లు పంపిణీ చేశారు. ప్రజల అవసరాలను అడిగి తెలుసుకున్నారు.ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరిబాబు,డి.ఈ రహీం, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# చిలకలూరిపేట రైతు బజార్‌లో అక్రమార్జన

## పట్టిక ధర ఒకటైతే, అమ్మే ధర మరొకటి





**చిలకలూరిపేట అక్టోబర్ 29 లక్ష్యం న్యూస్**
రైతుబజార్‌లోవినియోగదారులు నిత్యం మోసపోతున్నారు. ఇక్కడ ఏర్పాటు చేసిన ధరల పట్టిక లో ఒక ధర ఉంటే, దుకాణదారులు మాత్రం అంతకు మించిన ధరలకు అమ్ముతున్నారని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ధరల పట్టికకు, అమ్మే ధరకు వ్యత్యాసం ఏమిటని ప్రశ్నించిన వినియోగదారులతో దుకాణదారులు గొడవలకు దిగుతున్నట్లు ఫిర్యాదులు అందుతున్నాయి. దీనివల్ల నిత్యం కూరగాయలు, ఇతర సరుకులు కొనుగోలు చేయడానికి వచ్చే సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

**అధికారి అందుబాటులో లేని పరిస్థితి**

రైతు బజార్ నిర్వహణనుపర్యవేక్షించాల్సిన సంబంధిత అధికారి అందుబాటులో ఉండకపోవడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ సమస్యపై వివరణ కోరేందుకు అధికారిని చరవాణిలో (ఫోన్లో) సంప్రదించగా, ఆయన ఫోన్ తీయని పరిస్థితి.అంతేకాకుండా, ఆ అధికారి ఏ సమయానికి విధులకు వస్తారు, ఏ సమయానికి వెళ్తారు అనే విషయం కూడా ఎవరికీ తెలియడం లేదు. దీంతో రైతు బజార్‌కి వచ్చే ప్రజలు తమ సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో, ఫిర్యాదు ఎక్కడ చేయాలో తెలియని గందరగోళ పరిస్థితి నెలకొంది.నియంత్రణ కొరవడిన కారణంగానే దుకాణదారులు అక్రమాలకు పాల్పడుతున్నారని, దీనిపై ఉన్నతాధికారులు తక్షణమే దృష్టి సారించి, వినియోగదారులకు న్యాయం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వాములకు భిక్షా కార్యక్రమం





**దెందులూరు ,అక్టోబర్ 29 ( లక్ష్యం):**
మండలంలోని పోతునూరు గ్రామంలోని శ్రీ గౌరీ శంకర కమిటీ హాల్లో బుధవారం అయ్యప్ప మాలదారులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు. అందరూ సుఖశాంతులతో ఉండేలా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా బుధవారం దాత డి వి ఆర్ కె చౌదరి దంపతుల ఆధ్వర్యంలో అయ్యప్ప దీక్ష చేపట్టిన స్వాములకు ,భక్తులకు భక్తిశ్రద్ధలతో భిక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారు. దాతలు స్వయంగా బిక్ష వడ్డించి స్వాముల ఆశీర్వాదాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు గంగరాజు ,కొండ గురుస్వామి ,ప్రసాద్ గురుస్వామి, బిల్లా వీర్రాజు, బుద్ధ సాంబశివరావు, నున్న రాంబాబు, నున్న వెంకటేశ్వరరావు స్వాములు తదితరులు ఉన్నారు.

# తుఫాన్ తర్వాత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## డాక్టర్ వేముల ప్రియాంక



**తెనాలి అక్టోబర్29(లక్ష్యంన్యూస్)**
తుఫాన్ తర్వాత ప్రజలు ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని పురపాలక సంఘ పరిధిలోని నందులపేట ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి డాక్టర్ వేముల ప్రియాంక అన్నారు. వర్షం తరువాత ప్రజలు కాచి చల్లార్చిన నీటిని మాత్రమే త్రాగాలని వేడి వేడి ఆహార పదార్ధములు మాత్రమే భుజించాలని,ఇంటి పరిసర ప్రాంతాల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. ఎవరైనా అస్వస్థకు గురైన వెంటనే ఆరోగ్య సిబ్బందికి తెలియజేయాలని లేదా పట్టణ ఆరోగ్య కేంద్రానికి వచ్చిన వెంటనే చికిత్స ఉచితంగా పొందవచ్చు అన్నారు. చిన్నారులు,గర్భిణీ స్త్రీలు ఎంతో అప్రమత్తంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్స్ సునీత, అరుణ, తెనాలి పట్టణ మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠఉమాకాంత్, ఆరోగ్యవిస్తరణాధికారి అందెబాల చంద్రమౌళి, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వంతెన నిర్మాణం చేసి ప్రజల ఇబ్బందులను తీర్చాలి: డిబిహెచ్ పి యస్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా రమేష్ కుమార్



**నరసరావుపేట రొంపిచర్ల మండలం అక్టోబర్ 29 (లక్ష్యం న్యూస్)::**
రొంపిచర్ల మండలంలోని మాచవరం నుండి బెహరావారి పాలెం మధ్యలో గల వంతెన నిర్మాణం చేసి ప్రజల ఇబ్బందులను తీర్చాలని దళిత బహుజనుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా రమేష్ కుమార్ అన్నారు. తుఫాను కారణంగా ఆ వంతెనపై ఒగేరు వాగు ప్రవాహం ఎక్కువగా ఉండటంతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను రమేష్ కుమార్ తెలుసుకొని మీడియా సమావేశంలో మాట్లాడారు. గతంలో ఈ వంతెన నిర్మాణం చేపట్టాలని పల్నాడు జిల్లా కలెక్టర్ కు నరసరావుపేట ఎంపీకి నరసరావుపేట ఎమ్మెల్యేకి వినతి పత్రాలు అందించామని వీలైనంత త్వరగా వంతెన నిర్మాణం చేపట్టి ప్రజల సమస్యలను తీర్చాలని వేడుకున్నామని తెలిపారు. సుమారుగా 10 గ్రామాల నుండి ప్రజలు ఆ రహదారి మీదుగా వెళుతుంటారని ముఖ్యంగా రెడ్డిపాలెం మోడల్ స్కూల్లో మరియు జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుకునే విద్యార్థిని విద్యార్థులు నిత్యం ఇదే రహదారిలో వెళ్లాలని ఒకసారి వర్షం పడితే వాగు ప్రవాహం ఎక్కువ కావడం వలన వంతెన పై నీరు ప్రవహించి స్కూళ్లకు కాలేజీలకు వెళ్లలేని పరిస్థితి ఉందని అంతేకాకుండా ఏదైనా ఆరోగ్య సమస్యల మీద రెడ్డిపాలెం గ్రామంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లాలన్నా ఈ వాగు ప్రవాహం ఎక్కువ కావడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే ఈ ఘటనపై స్పందించి పల్నాడు జిల్లా కలెక్టర్ నరసరావుపేట ఎంపీ నరసరావుపేట ఎమ్మెల్యే వంతెన నిర్మాణానికి కృషి చేయాలని రమేష్ కుమార్ తెలిపారు.

## సర్దార్ వల్లభాయ్ పటేల్ ఏక్తా దివస్ సందర్భంగా గుంటూరులో భారీ ర్యాలీ - బిజెపి జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు



**గుంటూరు అక్టోబర్ 29(లక్ష్యం న్యూస్)::**
సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదిన సందర్భంగా గుంటూరులో ఏక్తా ర్యాలీ 31.10.2025 శుక్రవారం ఉదయం 8:30 నిమిషాలకు నిర్వహించబడుతుందని బిజెపి జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు అన్నారు. ఏక్తా ర్యాలీ గుంటూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి ఉదయం ఎనిమిది గంటల 30 నిమిషాలకు బయలుదేరి నాజ్ సెంటర్ దగ్గర ఉన్న ఉమెన్స్ కాలేజీ వరకు ర్యాలీ నిర్వహించబడుతుందని తెలియజేశారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో బిజెపి శ్రేణులతో పాటు అందరూ కూడా పాల్గొంటారని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు జోనల్ ఇన్చార్జ్ నాగోతు రమేష్ నాయుడు పాల్గొంటారని తిరుపతిరావు తెలియజేశారు. ఈ పత్రికా సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బజరంగ్ రామకృష్ణ, వి పాండురంగ విట్టల్, వై.వి.సుబ్బారావు, చరకా కుమార్ గౌడ్ పాల్గొన్నారు.

## వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన టిడిపి నాయకులు

### మంత్రి ఆదేశాలు పాటించిన:- కందుల



**చెరుకుపల్లి, అక్టోబర్ 29( లక్ష్యం న్యూస్):**
రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ ఆదేశాలతో అనగాని శివప్రసాద్ సూచనలతో తుపాన్ ప్రభావం వలన సర్వం కోల్పోయిన చెరుకుపల్లి పంచాయతీలోని కాలవ కట్టపై ఉన్న 50 ఎస్టి కుటుంబాలకు బుధవారం చెన్నకేశవ స్వామి దేవస్థానం చైర్మన్ కందుల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాతా ఏడుకొండలు, నీటి సంఘాల డిస్ట్రిబ్యూషన్ కమిటీ అధ్యక్షులు ఎం ఆర్ కె మూర్తి, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు డివి రాంబాబు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి దివి శ్రీనివాసరావు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు మల్లాది రామకృష్ణ, మండల రేషన్ డీలర్స్ అధ్యక్షులు నాగుల పున్నారావు, చెరుకుపల్లి టౌన్ టిడిపి అధ్యక్షులు సొంటి సుబ్బయ్య, అందే సాంబశివరావు, రంగయ్య, కోటేశ్వరరావు, కుంచా సాయి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల రాకపోకలు ఇబ్బందులు లేకుండా చేస్తున్న శ్రీనివాస్ రెడ్డి



**చెరుకుపల్లి అక్టోబర్ 29( లక్ష్యం న్యూస్):-**
రెవిన్యూ రిజిస్ట్రేషన్ & స్టాంప్ శాఖ మంత్రివర్యులు శ్రీ అనగాని సత్యప్రసాద్ గారి ఆదేశానుసారం అనగాని శివప్రసాద్ గారి ఆధ్వర్యంలో బాపట్ల పార్లమెంట్ ఉపాధ్యక్షులు పిట్టు శ్రీనివాస రెడ్డి గారి సారథ్యంలో మొంథా తుఫాన్ ప్రభావం తో రాంభోట్లపాలెం గ్రామ పంచాయతీ పరిధిలో పడిన వృక్షాలు,రోడ్ల పై నిల్సిన వర్షపు నీటిని ప్రజలకు ఇబ్బంది లేకుండా గ్రామ పంచాయతీ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రొకెయన్ సహాయంతో తొలగింపు చర్యలు చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమం లో గ్రామ పార్టీ అధ్యక్షులు పిట్ల రాఘవారెడ్డి గారు టిడిపి నాయకులు పూర్ణ కూమార్ జన్ని,పిట్టు సాంబి రెడ్డి,శివయ్య,ఆట్ల తిరుపతా రెడ్డి,పెరుబోయిన పూర్ణ చంద్రారెడ్డి,పిట్ల బ్రహ్మ రెడ్డి, అలుమోలు గోపి ప్రసాద్ రెడ్డి,పిట్టు శివా చంద్ర శేఖర్ రెడ్డి,చందులూరు వీర భద్రయ్య, రతయ్య గోసుల,గ్రామస్తులు మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నియోజకవర్గం పై తుఫాన్ పంజా విసిరింది.

**యడ్లపాడు అక్టోబర్ 29 లక్ష్యం న్యూస్**
మొంథా తుఫాన్ వల్ల మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో జనజీవనం స్తంభించిపోయినది. లింగారావుపాలెం గ్రామంలోని పడమట వాగు పొంగిపొర్లి గ్రామంలోని బీసీ కాలనీ వరదనీరుతో ముంచేస్తుంది. సొలస, ఫిరంగిపురం రోడ్డులో కొత్త సొలస వద్ద వాగు పొంగి రాకపోకలకు అంతరాయం కలిగింది. వాగు వద్ద వీఆర్వో మహిళ పోలీస్, వీఆర్ఏ అక్కడ విధులు నిర్వహించారు. ఎడ్లపాడు కారుచోల మధ్య వాగు పొంగి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఎడ్లపాడు జగ్గాపురం మధ్య రోడ్డుపై చెట్లు కరెంటు స్తంభాలు పడగా ఎస్సై టి శివరామకృష్ణ సకాలములో స్పందించి జెసిబి ద్వారా చెట్లు కరెంటు స్తంభాలు దగ్గరుండి తొలగించారు. అలాగే తిమ్మాపురం దింతెన పాడు మధ్య వాగు పొంగి రాకపోకలకు అంతరాయం కలిగింది. మండలంలోని



అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసి ఎలాంటి ప్రాణ నష్టము జరగకుండా, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షితప్రాంతాలకుతరలించారు. మండలంలోని అన్ని గ్రామాల పరిధి లో4547 హెక్టార్లలలో పత్తి పంట వర్షపునీటి లో తడిసిపోయిందని అధికారులు ప్రాథమిక అంచనా



వేస్తున్నారు. చేతికందాల్సిన పత్తి పంట ఇలా వర్షపు నీటిలో మునిగి పోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు తడిసిన పంట పొలాలను పరిశీలించారు. పంట నష్టం వాటిల్లిన వివరాలు ను నమోదు చేస్తున్నారు.

## అచ్చయ్యపాలెంలో వలస కూలీలకు బియ్యం, నిత్యావసరాలు అందజేసిన టీడీపీ నాయకులు వెన్నా రవీంద్రారెడ్డి

**నరసరావుపేట రొంపిచర్ల మండలం అక్టోబర్ 29 (లక్ష్యం న్యూస్)::**
రొంపిచర్ల మండలంలోని అచ్చయ్య పాలెం గ్రామంలో ఉపాధి కోసం వచ్చిన వలస కూలీలకు తుఫాను కారణంగా ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకొని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఆదేశాల మేరకు అలవాల గ్రామ టిడిపి నాయకులు వెన్నా రవీంద్రారెడ్డి వారికి బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. అనంతరం అలవాల గ్రామ సమీపంలో వంతెనకు ముళ్ళకంచెలు అడ్డుపడటంతో గ్రామ రెవెన్యూ అధికారులతో కలసి జెసిబి తో



తొలగించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బాషా,యలమంద,అంజిరెడ్డి, గ్రామ టీడీపీ మాజీ అధ్యక్షులు



జి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి విపత్తుల నుంచి ప్రజల్ని కాపాడటంలో చంద్రబాబు తర్వాతే ఎవరైనా





- ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ మొంథా తీవ్రతను పర్యవేక్షిస్తూ, రాష్ట్రప్రజలకు చిన్న ఇబ్బంది లేకుండా పనిచేస్తున్నారు
- నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు

**నరసరావుపేట అక్టోబర్ 29 (లక్ష్యం న్యూస్)::**
ప్రకృతి విపత్తుల నుంచి ప్రజల్ని కాపాడటంలో చంద్రబాబు తర్వాతే ఎవరైనా అని చదలవాడ అరవింద్ బాబు తెలిపారు నియోజకవర్గం లోని ఎప్పటికప్పుడు అధికారులతో సంభాషిస్తూ నరసరావుపేట నియోజకవర్గంలో మొంథా తుపాను తీవ్రత దృష్ట్యా పట్టణంలో మున్సిపల్ కమిషనర్ తో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించి, ప్రజల సమస్యలు తెలుసుకున్నారు వివిధ విభాగాల అధికారులు కూటమి నాయకులు, టీడీపీ శ్రేణులు అనుబంధ విభాగాల సభ్యులతో కలిసి 1 వార్డ్ 34 వార్డ్ 5 వార్డ్ 2 వార్డ్ 12 వార్డ్ కాలనీల్లో పర్యటించారు గుంటూరు రోడ్. సత్తెనపల్లి రోడ్డు బరంపేట , చుట్టుపక్కల ప్రాంతాల్లోని ప్రజల్ని సమీపంలోని మున్సిపల్ పాఠశాలకు బస్సుల్లో తరలించే ఏర్పాట్లు చేసి ప్రజలకు స్వయంగా ఆహారం అందించి వారికి ధైర్యం చెప్పాలి. ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని, ప్రభుత్వం అధికార యంత్రాంగం తుపాను పరిస్థితుల్ని ఎదుర్కోవడానికి సర్వం సిద్ధం ఉందని చెప్పారు. అలానే రొంపిచర్ల మండలం, నరసరావుపేట మండలం పరిధిలోని వాగులు మీ పొర్లుతున్న వేల ప్రజల ప్రముత్తంగా ఉండాలని సూచించారు సంబంధిత ఎమ్మార్వోలతో మాట్లాడటం జరిగింది.

## ఈమని గ్రామం లోని పునరావాస కేంద్రాన్ని పరిశీలించిన చిల్లపల్లి శ్రీనివాసరావు

**మంగళగిరి : దుగ్గిరాల మండలం అక్టోబర్ 29 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**
డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారు మరియు మంత్రి లోకేష్ గారి ఆదేశాల మేరకు దుగ్గిరాల మండలం, ఈమని గ్రామం లోని హైస్కూలులో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాన్ని బుధవారం ఉదయం పరిశీలించిన APMSIDC చైర్మన్ & జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ చిల్లపల్లి శ్రీనివాసరావు గారు మరియు పార్టీ నాయకులు...మొంథా తుఫాన్ బాధితులను పరామర్శించి, తుఫాన్ తీరం దాటినా వర్షాలు ఉంటాయని, ప్రభుత్వం నుంచి ప్రకటన వచ్చే వరకు పునరావాస కేంద్రాల్లోనే ఉండి, అధికారులకు సహకరించాలని సూచించారు. శిబిరాల్లో పారిశుధ్య చర్యలు కట్టుదిట్టంగా చేయాలని స్పష్టం చేశారు. తుఫాన్ బాధితులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా కేంద్రాల్లో ఉన్న వారికి ఆహారం, వైద్యం ఎప్పటికప్పుడు అందజేయాలనీ అధికారులకు, సిబ్బందికి సూచించారు. పునరావాస కేంద్రాల్లో అందుతున్న సేవల్ని ఆహార నాణ్యతను స్వయంగా పరిశీలించి పునరావాస కేంద్రంలో ఉన్న బాధితులకు భోజనాన్ని వడ్డించారు. పునరావసు కేంద్రంలోని బాధితులను కలుసుకొని ప్రభుత్వం ఏర్పాట్లను గురించి అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర మంత్రి మరియు స్థానిక శాసనసభ్యులు నారా లోకేష్ సూచనల మేరకు, అక్షయపాత్ర ఫౌండేషన్ సహకారంతో పునరావాస కేంద్రంలో ఉండే ప్రజలకు అందిస్తున్న భోజనాన్ని చిల్లపల్లి శ్రీనివాసరావు స్వయంగా వడ్డించారు. ఆర్టిజిఎస్ కేంద్రం నుండి నిరంతరం పర్యవేక్షిస్తూ.. క్షేత్రస్థాయిలో పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అందుబాటులో ఉండి బాధితులకు అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని మంత్రి లోకేష్ గారు ఆదేశాలు ఇచ్చారు. మొంథా తుపాను వలన ఎటువంటి ప్రాణనష్టం లేదా ఆస్తినష్టం జరగకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు సచివాలయంలోని ఆర్టిజిఎస్ కేంద్రం నుండి నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. విపత్తు నిర్వహణ, ఆరోగ్య, రెవెన్యూ శాఖలతో సమన్వయం చేసుకుంటూ అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేస్తున్నారు. రాష్ట్ర ప్రజల భద్రత కోసం



రాత్రి పగలు చూడకుండా పనిచేస్తున్న తీరు అభినందనీయం" అని తెలిపారు. అనంతరం, గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ..."ఇంకా రెండు రోజులు వాతావరణ పరిస్థితులు అనుకూలంగా మారే వరకు అప్రమత్తంగా ఉండాలి, అవసరమైతే పునరావాస కేంద్రాల్లోనే ఉండి ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను వినియోగించుకోవాలి" అని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పర్వతం మధుసూదన్ రావు, MTMC జనసేన పార్టీ అధ్యక్షులు మునగపాటి వెంకట మారుతీరావు, దుగ్గిరాల మండల జనసేన పార్టీ అధ్యక్షులు పసుపులేటి శ్రీనివాసరావు, తాడేపల్లి మండల జనసేన పార్టీ అధ్యక్షులు సామల నాగేశ్వరరావు, మంగళగిరి జనసేన సీనియర్ నాయకులు తిరుమలశెట్టి కొండలరావు, దుగ్గిరాల మండలం వైస్ ఎంపీపీ పసుపులేటి సాయి చైతన్య, MTMC జనసేన కార్యదర్శి బళ్ళ ఉమామహేశ్వరావు, జనసేన నాయకులు చిట్టెం అవినాష్, దుగ్గిరాల పసుపు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ నారిశెట్టి శ్రీధర్, ఈమని సొసైటీ డైరెక్టర్ గోపిశెట్టి శ్రీనివాసరావు, జనసేన మండల నాయకులు ఎడ్ల సాయి కృష్ణ, కోలా రమణ, గురజాల దుర్గాప్రసాద్, గోపిశెట్టి బుజ్జి, పూర్ణ, నీటి సంఘాల చైర్మన్ వంశి, టీడీపీ ఈమని గ్రామ అధ్యక్షులు దేవదాస్, NDA కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నీటమునిగిన ఇళ్లకు,పంటపొలాలకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలి

### డాక్టర్ భార్గవరెడ్డి

**ముప్పాళ్ళ,అక్టోబర్ 29(లక్ష్యం న్యూస్):**
మొంథా తుఫాన్ వరదకి గురైన కాలనీలను, పంట పొలాలను, పొంగుతున్న వాగులను పరిశీలించిన సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవరెడ్డి.మొంథా తుఫాన్ వరదకి నీట మునిగిన గోళ్ళపాడు కాలనీని,పంట పొలాలను, పొంగి పొర్లుతున్న మాదల, గోళ్ళపాడు వాగులను పరిశీలించిన సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి.. సుధీర్ భార్గవ రెడ్డి మాట్లాడుతూ...మొంథా తుఫాన్ కారణంగా ముప్పాళ్ళ మండలం గోళ్ళపాడు, మాదల వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయనీ, పంట పొలాలు నీట మునిగాయనీ, గోళ్ళపాడు కాలనీ నీటిలో మునిగిపోయిందనీ, తక్షణమే ప్రభుత్వం స్పందించి నీట మునిగిన ఇండ్లకు, పంట పొలాలకు నష్టపరిహారం చెల్లించాలని



తెలియజేశారు. గోళ్ళపాడు హెల్త్ సెంటర్ సిబ్బందితో మాట్లాడి ప్రజలకు అందుబాటులో ఉంటూ, ఎటువంటి




అనారోగ్య సమస్యలు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# గత పాలకుల నిర్లక్ష్యం...అశ్రద్ధ నేడు పట్టణాన్ని ముంచేసింది : మాజీమంత్రి ప్రత్తిపాటి.






- పట్టణంలో పలుకాలనీలు నీటమునిగి ప్రజలు నిరాశ్రయులు కావడానికి కారణం గత ప్రభుత్వ వైఫల్యాలే.
- జిల్లా... నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేనంతగా 18 సెం.మీ వర్షపాతం నమోదైంది.
- రాష్ట్ర రైతాంగాన్ని కేంద్రం ఉదారంగా ఆదుకుంటేనే మరలా సాగు జరిగి.. వ్యవసాయం మనుగడ సాధిస్తుంది.
- పట్టణంలోని పలువార్డులు.. పసుమర్రు ఎస్టీ కాలనీలో పర్యటించి తుపాను సహాయ పునరావాస కార్యక్రమాలు జిల్లా కలెక్టర్ తో కలిసి పర్యవేక్షించిన మాజీమంత్రి ప్రత్తిపాటి.

**చిలకలూరిపేట అక్టోబర్ 29 లక్ష్యం న్యూస్**

గత పాలకులు పట్టణ మరియు పరిసర గ్రామాల్లోని డ్రైనేజ్ వ్యవస్థను బాగు చేయకుండా, అవసరమైన చోట కొత్తగా కాలువల నిర్మాణం చేపట్టకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన తీరుతో నేడు మొంథా తుపాను తీవ్రతకు ప్రజలు ఇబ్బందులకు గురయ్యారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు. బుధవారం ఆయన తుపాను తీవ్రత తగ్గాక పట్టణం మరియు పలు గ్రామాల్లో పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా తో కలిసి పర్యటించి, సహాయక చర్యలు పర్యవేక్షించారు. పసుమర్రు ఎస్టీ కాలనీ నీటమునగడంతో స్థానికుల్ని సమీపంలోని ప్రభుత్వ పాఠశాలకు తరలించి, భోజన..వసతి ఏర్పాట్లు చేయించారు. అనంతరం పట్టణంలోని డైక్ మెన్ కాలనీ (11వ వార్డు), 17వ, 28 వ వార్డు (శాంతినగర్), 29, 30, 38 వార్డుల్లో పర్యటించి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. పునరావాస కేంద్రాల్లోని వారికి స్వచ్ఛమైన తాగునీరు, ఆహారం, దుప్పట్లు అందించాలని, ప్రభుత్వం అందించే ప్రతి సాయం వారికి అందేలా చూడాలని ప్రత్తిపాటి అధికారుల్ని ఆదేశించారు. వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు, కాలువలు, ఇతర నిర్మాణాలను యుద్ధ ప్రాతిపదికన పునర్నిర్మించాలని స్పష్టంచేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.

**18 సెం.మీ. వర్షపాతం నమోదైంది...గాలులకు విద్యుత్ తీగలు తెగి, సరఫరా నిలిచిపోయింది.**

జిల్లావ్యాప్తంగా.. మరియు నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా 18 సెం.మీ. వర్షపాతం నమోదైందని, గాలులకు విద్యుత్ సరఫరా నిలిచిపోయి ప్రజలు ఇబ్బంది పడ్డారని ప్రత్తిపాటి తెలిపారు. తుపాను తీరాన్ని తాకే సమయంలో గాలి తక్కువగా ఉండి వర్షం ఎక్కువగా కురిసిందని ప్రత్తిపాటి చెప్పారు. దానివల్ల పట్టణంలోని పలు లోతట్టు ప్రాంతాలు నీటమునిగాయన్నారు. సంజీవనగర్, శాంతినగర్, వీరముష్టి కాలనీ, జాగుపాలెం, కొండ్రుపాడు, పోలిరెడ్డి పాలెం ప్రాంతాలను వర్షపు నీరు ముంచెత్తిందన్నారు. భవిష్యత్ లో ఇటువంటి పరిస్థితి తలెత్తినప్పుడు మరలా వరదనీరు జనావాసాల్లోకి రాకుండా డ్రైనేజ్ లను బలోపేతం చేయాలన్నారు. పట్టణ శివారు ప్రాంతాల్లో ఇళ్లలోకి వర్షపునీరు చేరిందని, దెబ్బతిన్న ఇళ్ల మరమ్మతులకు ప్రభుత్వం నుంచి సాయం అందేలా చూస్తామన్నారు.

**గత పాలకులు పట్టణాభివృద్ధిని నిర్లక్ష్యం చేసినందునే నేడు ముంపుప్రాంతాలు నీటమునిగాయి**

ఈ విధమైన పరిస్థితి భవిష్యత్ లో తలెత్తకుండా ఉండాలంటే పట్టణ డ్రైనేజ్ వ్యవస్థను పునరుద్ధరించా లన్నారు. గత పాలకులు పట్టణాభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని, రోడ్లు.. డ్రైనేజ్ ల వంటి కనీస వసతుల్ని కూడా అశ్రద్ధ చేశారని, దాని ఫలితమే ఇప్పుడు ప్రజలకు అనుభవిస్తున్న కష్టాలని ప్రత్తిపాటి పేర్కొన్నారు. ఎంత వర్షం వచ్చినా మున్ముందు ఎక్కడా నీరు నిలవకుండా, పట్టణంలో కురిసిన వర్షపునీరు మొత్తం కుప్పగంజి, ఓగేరు వాగుల్లోకి చేరేలా ఇంజనీర్లను సంప్రదించి డ్రైనేజ్ వ్యవస్థను సమగ్రంగా పునరుద్ధరిస్తామని ప్రత్తిపాటి తెలిపారు. సమస్య తీవ్రతను ముఖ్యమంత్రికి తెలియచేసి, ప్రజల కష్టాలు వచ్చే వర్షాకాలం లోపు పరిష్కారమయ్యేలా చూస్తానని ఈ సందర్భంగా ప్రత్తిపాటి తెలిపారు.

**పత్తి పూర్తిగా దెబ్బతిన్నది.. వరి, మిర్చి సగానికి పైగా దెబ్బతిన్నాయి.. రైతులకు కోలుకోలేని నష్టం..**

రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి దృష్ట్యా కేంద్రం తక్షణమే రాష్ట్ర రైతాంగాన్ని ఆదుకోవాలని, భవిష్యత్ లో రైతులు మరలా సాగు చేపట్టాలంటే ఈ తుపానుకు దెబ్బతిన్న వారికి సంపూర్ణ న్యాయం చేయాలని ప్రత్తిపాటి కోరారు. అరకొర సబ్సిడీలు.. రాయితీలు కాకుండా పూర్తిస్థాయిలో రైతులకు సాయం అందించి కేంద్రమే ఆదుకోవాలని మాజీమంత్రి విజ్ఞప్తి చేశారు.


ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, బీజేపీ నాయకులు శివనాగేశ్వరరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు బత్తినేని శ్రీనివాసరావు, ఇనగంటి జగదీష్, జాలాది సుబ్బారావు, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి బాబు, ఎమ్మార్వో షేక్ మహమ్మద్ హుస్సేన్, డిఇ అబ్దుల్ రహీమ్, జనసేన పట్టణ అధ్యక్షులు మున్నీర్ హాసన్, బీజేపీ నాయకులు నెల్లూరి రంజిత్, మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది, కూటమి ముఖ్య నాయకులు, పాల్గొన్నారు.

# మొంథా తుఫానుపై ఆర్టీజీఎస్ కేంద్రంలో మూడో రోజు


## విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సమీక్ష

**మంగళగిరి అక్టోబర్ 29 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**

వివిధ జిల్లాల్లో మొంథా తుఫాను తీవ్రత, ఇప్పటివరకు జరిగిన నష్టంపై ఉన్నతాధికారులతో సమీక్షించిన మంత్రి లోకేష్ మొంథా తుఫాను వల్ల కలిగిన నష్టంపై ప్రాథమిక అంచనాలు త్వరితగతిన రూపొందించాలని అధికారులను ఆదేశించిన మంత్రి లోకేష్ తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా పునరుద్ధరణపై అధికారులను ఆరా తీసిన మంత్రి నారా లోకేష్ ప్రధానంగా కోనసీమ, కృష్ణా, బాపట్ల, ఎన్టీఆర్, ప్రకాశం జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు ఆటంకం కలిగిందని వివరించిన అధికారులు ముంపు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు సత్వర చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించిన మంత్రి



నారా లోకేష్ క్షేత్రస్థాయిలో పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అందుబాటులో ఉండి బాధితులకు



అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించిన మంత్రి నారా లోకేష్.

# తుఫాను ప్రభావం వల్ల దెబ్బతిన్న పొలాలను పరిశీలించిన రైతు సంఘం నాయకులు

**యడ్లపాడు అక్టోబర్ 29 లక్ష్యం న్యూస్**

మండలం లో మోంధా తుఫాను బీభత్సం సృష్టించింది.వాగులు వంకలు చెరువులు పొంగిపొర్లినాయి.ఈ తుఫాను నేపథ్యంలో మండలంలోని పలు గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. ప్రజలకు ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు.వ్యవసాయ పంటలు పూర్తిగా ధ్వంసం అయ్యాయి ప్రతి మిరప గాలి వాన దెబ్బకి వాలిపోయి కాయ పూర్తిగా దెబ్బ తినటం జరిగింది. మండలంలోని జాలాది గ్రామంలో ప్రత్యేకించి సజ్జ పంట సాగు చేయడం జరిగింది ప్రస్తుతం కోత దశలో ఉండగా గాలివాన దెబ్బకి పూర్తిగా ధ్వంసం అయిపోయింది.రైతులు ఈ పొలాలని పరిశీలించి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కార్యక్రమంలో రైతు సంఘం కార్యకర్తలు కల్లూరి రామారావు మాట్లాడుతూ అధికారులు దెబ్బతిన్న



పంటలను పరిశీలించి ఎన్యుమరేషన్ చేసి తగిన నష్టపరిహారాన్ని ప్రభుత్వం చేత ఇప్పించే ఏర్పాటు చేయవలసిందిగా అధికారుల్ని కోరుతున్నారు.గ్రామ పెద్దలైన నూతలపాటి కాళిదాసు మాట్లాడుతూ యడ్లపాడు గ్రామంలో నేషనల్ హైవే అధికారుల నిర్లక్ష్యపు వైఖరి కారణంగా సర్వీసు రోడ్డు వెంబడి డ్రైనేజీ లేకపోవడం వలన పలు గృహాలలోకి నీళ్లు చేరటమే కాకుండా ఈ డ్రైనేజీ లో కొంత భాగం పెదనందిపాడు బ్రాంచ్ కాలంలో కలవడం జరుగుతుంది.ఈ వాటర్ తాగునీటి అవసరాల కోసం వినియోగించడం వలన ప్రజలు రోగాలు పడే అవకాశం ఉంది వెంటనే అధికారులు దీని మీద స్పందించి సర్వీసు రోడ్డును పూర్తి చేసి డ్రైన్ నిర్మాణం చేపట్టి సమస్యను పరిష్కరించవలసిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోపూరి.వినయ్,జొన్నలగడ్డశివాంజనేయులు,ముత్తవరపువెంకట్రావు, ఉప్పలపాటి శ్రీనివాసరావు, కల్లూరి రామస్వామి, పోపూరిరవి, కల్లూరి అనిల్, వణుకూరి శ్రీనివాసరెడ్డి,రైతులు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం తుఫాను బాధితులను ఆదుకోవాలి

## సిపిఎం మండల కార్యదర్శి నన్నపనేని శివాజీమండల

**పెదకాకాని, అక్టోబర్ 28. లక్ష్యం న్యూస్:**

గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు లోతట్టు ప్రాంతాల పేద ప్రజలను ప్రభుత్వం పెదకాకాని వెనిగండ్ల నంబూరు ఉప్పలపాడు ప్రాంతాలలో నాలుగు చోట్ల పునరావాసం కేంద్రాలు ఏర్పాటు చేసింది. ఈ పునరావాస కేంద్రాల లో వసతులు తినడానికి ఆహారం మంచినీరు మౌలిక వసతులు ఎలా ఉన్నాయి అని సిపిఎం బృందం వారిని కలిసి వారి స్థితిగతులు అడిగి తెలుసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి నన్నపనేని శివాజీ మాట్లాడుతూ గత మూడు రోజులుగా నిరుపేదలు పునరావస కేంద్రాలలో తల దాచుకుంటున్నారని వీరికి ఆహారం మంచినీరు అందిస్తున్నారని వీరికి ఒక్కొక్కరికి 50 కేజీలు బియ్యం నిత్యవసర సరుకులు 10000 రూపాయలు చొప్పున వెంటనే ఆర్థిక సహాయం అందజేయాలని,ఈ వర్షానికి దెబ్బతిన్న ఇండ్లకు నష్టపరిహారం ఇవ్వాలని అన్నారు.ఈ తుఫాను వలన పత్తి మిర్చి మినుము పెసర వరి పంటలు నష్టపోయిన రైతులకు కౌలు రైతులకు రెమినేషన్ నష్టపరిహారం ఇవ్వాలని అన్నారు. 16వ నెంబర్ జాతీయ రహదారి నిర్మాణంలో గతంలో కాంట్రాక్టర్లు సరైన పద్ధతిలో రహదారుల నిర్మాణం చేయలేదని జాతీయ రహదారికి ఉన్న కలవట్లు పూడ్చి వేశారని దీనివలన దిగువకు నీరు పోక అనేక ప్రాంతాలు చిన్నపాటి వర్షానికి కూడా ముంపుకి గురి అవుతున్నాయని పల్లాలమ్మ చెరువు నుండి కిందకి నీరు పోయే మార్గం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి ఎం శ్రీనివాసరావు, నాయకులు రాజా రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన టిడిపి నాయకులు మంత్రి ఆదేశాలు పాటించిన:- కందుల



**మంగళగిరి అక్టోబర్ 29 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**

**చెరుకుపల్లి, అక్టోబర్ 29( లక్ష్యం న్యూస్):**

రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ ఆదేశాలతో అనగాని శివప్రసాద్ సూచనలతో తుపాన్ ప్రభావం వలన సర్వం కోల్పోయిన చెరుకుపల్లి పంచాయతీలోని కాలవ కట్టపై ఉన్న 50 ఎస్టి కుటుంబాలకు బుధవారం చెన్నకేశవ స్వామి దేవస్థానం చైర్మన్ కందుల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాతా ఏడుకొండలు, నీటి సంఘాల డిస్ట్రిబ్యూషన్ కమిటీ అధ్యక్షులు ఎం ఆర్ కె మూర్తి, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు డివి రాంబాబు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి దివి శ్రీనివాసరావు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు మల్లాది రామకృష్ణ, మండల రేషన్ డీలర్స్ అధ్యక్షులు నాగుల పున్నారావు, చెరుకుపల్లి టౌన్ టిడిపి అధ్యక్షులు సొంటి సుబ్బయ్య, అందే సాంబశివరావు, రంగయ్య, కోటేశ్వరరావు, కుంచా సాయి తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి నారా లోకేష్ సహకారంతో భక్తి పర్వంగా నిర్వహణ

**మంగళగిరి పట్టణంలో ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజా కార్యక్రమం**

**అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్ పాల్గొననున్నారు**




**మంగళగిరి అక్టోబర్ 29 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**

అయ్యప్ప భక్తుల ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో అయ్యప్ప స్వామి మహా పడిపూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించబడనుంది. ఈ కార్యక్రమానికి మంత్రి స్థానిక శాసనసభ్యులు నారా లోకేష్ సహకారంతో నిర్వహణ. మహా పడిపూజ కార్యక్రమంనకు మంత్రి నారా లోకేష్ హాజరుకానున్నారు.ఈ సందర్భంగా ప్రముఖ శ్రీ మధు నంబూద్రి గురుస్వామి ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అభిషేకాలు నిర్వహించనున్నారు. స్వామి ఆరాధనలో భాగంగా నవంబర్ 4వ తేదీ మంగళవారం సాయంత్రం 6 గంటలకు డప్పు శ్రీను భజన బృందం ఆకట్టుకునే భజన కార్యక్రమాన్ని ప్రదర్శించనుంది. ఈ భజన బృందం ప్రదర్శనలో అయ్యప్ప భక్తి గీతాలు, నామస్మరణతో వాతావరణం ఆధ్యాత్మికంగా మారనుంది.ప్రతి సంవత్సరం సంప్రదాయబద్ధంగా నిర్వహించే ఈ మహా పడిపూజలో భక్తుల తరలివచ్చే జనం తాకిడి అధికంగా ఉండే అవకాశం ఉందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములు, శివ స్వాములు, భవానీలు మరియు అన్ని భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందవలసిందిగా అయ్యప్ప భక్త బృందం విజ్ఞప్తి చేసింది.

# పద్మశ్రీ అవార్డుకై జాయింట్ కలెక్టర్ కు వినతి...



**మంగళగిరి అక్టోబర్ 29 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**

పద్మశ్రీ అవార్డు–2026 కు తమ పేరు సిఫార్సు చేయాలని కోరుతూ జిల్లా జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీ వాస్తవ కు ఆంధ్రప్రదేశ్ చర్మ కార సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు బుల్లా రాజారావు వినతిపత్రం అందజేశారు. గుంటూరులోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీ వాస్తవ ను ఆయన బుధవారం కలసి వినతి పత్రం అందజేసి కోరారు. సుమారు 40 సంవత్సరాల నుంచి ఎస్సీ, ఎస్టీ ప్రజల సమస్యలతో పాటు చర్మకారులు, డప్పు కళాకారుల సమస్యలపై పనిచేస్తున్నానని, తమ సేవలను గుర్తించి పద్మశ్రీ అవార్డుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సిఫార్సు చేయాలని ఆయన ఆ వినతిపత్రంలో కోరారు. బుల్లా వెంట ఆంధ్రప్రదేశ్ చర్మకార సేవా సంఘం ప్రధాన కార్యదర్శి మహమ్మద్ జహీర్ ఉద్దీన్, ఉపాధ్యక్షులు ఇస్మాయిల్ ఉన్నారు.

# గొల్లమూడి ప్రభుత్వ ఆసుపత్రిలో వాచ్మెన్ పై చర్యలు తీసుకోండి




**గోల్లమూడి అక్టోబర్ 29**

నందిగామ మండలం గొల్లమూడి ప్రభుత్వ ఆసుపత్రిలో నైట్ వాచ్మెన్ నిర్వాహకం పనిచేసేది వెంకట్రావమ్మ జీతం తీసుకునేది నైట్ వాచ్మెన్ వివరాల్లోకి వెళ్తే అవుట్సోర్సింగ్ ఉద్యోగం చేస్తూ విధుల్లో రాకుండా తనే జీతం ఇచ్చి ఒక మహిళ ను వెంకట్రావమ్మ పెట్టి పని చేయిస్తున్నాడు.ఈ విషయంపై ఆసుపత్రికి వెళ్లి అడగగా మాట్లాడుతూ నేను నాలుగు సంవత్సరాల నుంచి పని చేస్తున్నానని, రాజేష్ వాచ్మెన్, సానిటరీగా ఉంటూ విధులకు తనకి ఇష్టం వచ్చినప్పుడు వస్తాడని నాకు నెలకు 3000 రూపాయలు జీతం ఇస్తున్నాడని, మీడియాకు తెలిపింది. ఈ విషయంపై హాస్పిటల్లో సిబ్బంది మాట్లాడుతూ తన వల్ల చాలా ఇబ్బందులు గురవుతున్నామని, దయచేసి ఇక్కడి నుండి అతని ట్రాన్స్ఫర్ చేయాలని, రాత్రిపూట ఇక్కడ అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయని, ఏదైనా అడిగితే మమ్మల్ని బెదిరిస్తున్నాడని వాపోయారు.దయచేసి ఇతనిపై చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

## రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ ఆదేశాల మేరకు వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాల పరిశీలన

## రైతులకు నష్టపరిహారం అందించేలా చర్యలు : మంగళగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్



**మంగళగిరి అక్టోబర్ 29 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**

మొంథా తుఫాన్ వల్ల కురిసిన అకాల వర్షాలు రైతులపై తీవ్ర ప్రభావం చూపాయి. మంగళగిరి నియోజకవర్గ పరిధిలో పంట పొలాలు ముంపుకు గురై నష్టం వాటిల్లింది. రైతుల సమస్యలు తెలుసుకోవడం కోసం మంగళగిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ బుధవారం పెదవడ్లపూడి గ్రామంలో పంటల పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు..ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ, “వర్షాల వల్ల పలు ప్రాంతాల్లో వరి, అరటి , మినుము, క్యాలీఫ్లవర్ వంటి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు మనకు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ప్రతి రైతు పంట నష్టాన్ని ఖచ్చితంగా అంచనా వేసి, వారికి సరైన నష్టపరిహారం అందేలా ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తాం” అని హామీ ఇచ్చారు.అలాగే, స్థానిక వ్యవసాయ విభాగం అధికారులకు వెంటనే పంట నష్టం వివరాలను సేకరించాలని సూచించారు. వర్షాల కారణంగా నష్టపోయిన ప్రతి రైతుల పక్షాన నిలబడి సహాయం అందించేలా కృషి చేస్తామని ఆయన తెలిపారు.ఈ సందర్భనలో మంగళగిరి మండల వ్యవసాయ అధికారి శైలజారాణి, జిల్లా సీనియర్ నాయకులు మాదల రమేష్ బాబు, యోమినేని సుధాకర్, జాలాది సందీప్, జవ్వాది హనుమంతరావు, కట్టా దుర్గారావు,వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## పంట నష్టం అంచనా కోసం గ్రామాల్లో పర్యటించిన అధికారుల బృందం.



**యడ్లపాడు అక్టోబర్ 29 లక్ష్యం న్యూస్**

ఇటీవల కురిసిన మొంథా తుఫాను భారీ వర్షాల కారణంగా మండలంలోని గ్రామాల్లో పంటలు దెబ్బతినడంతో, వ్యవసాయ అధికారుల అధికారుల బృందం మండలంలోని వివిధ గ్రామాలను ముందస్తు పంట నష్టం అంచనా సందర్భంగా పంటను సందర్శించి పంట నష్టాలను ఫీల్డ్ టు ఫీల్డ్‌గా పర్యవేక్షించారు. పల్నాడుజిల్లా సహాయ వ్యవసాయ సంచాలకులు కే. శ్రీనివాసరావు రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి పంటల స్థితిని, నష్టాల పరిమాణాన్ని తెలుసుకున్నారు. ఆ తర్వాత రైతులకు పంట నష్టం కలగకుండా మురుగునీటిని వీలైనంత త్వరగా పోయే మార్గం కల్పించి పంటలో చాళ్లు ఏర్పాటు. 2% యూరియా లేదా 2% పొటాషియం నైట్రేట్ లేదా 2% 19:19:19 ని 1% మెగ్నీషియం సల్ఫేట్ తో పాటుగా రెండు సార్లు 7 రోజుల వ్యవధిలో పిచికారీ చేసుకోవాలని సూచించారు. కాయ కుళ్ళుని తగ్గించడానికి 3 గ్రా. కాపర్ ఆక్సీ క్లోరైడ్ (సి ఓ సి) ం 0.1 గ్రా. స్ట్రెప్టోసైక్లిన్ / లీ. పిచికారీ చేయాలి. గూడ, కాయ రాలడం ఎక్కువగా ఉంటె ప్లానోఫిక్స్ (4. 5% నాప్తలీన్ అసిటిక్ ఆసిడ్) 0.25 మి.లీ./లీ. మోతాదులో పిచికారీ చేయాలి అని సూచించారు.ఆ తర్వాత సంబంధిత వ్యవసాయ శాఖ తరపున ముందస్తు పంట నష్ట అంచనాల నివేదిక సమర్పించారు. అత్యధికంగా పత్తి పంట అధిక విస్తీర్ణంలో దాదాపు 2800 హెక్టార్ల విస్తీర్ణంలో, మొక్కజొన్న 26, సజ్జలు 6 హెక్టారు వరి మరియు కంది 2 హెక్టార్లలో నష్టం వాటిల్లిందని నివేదిక సమర్పించినారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఏ హరిప్రసాద్ మరియు ఏఈఓ జీవన్ నాయక్ మరియు వ్యవసాయ సహాయకులు, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు అండగా నిలుద్దాం! కూటమి శ్రేణులకు ఎమ్మెల్యే జూలకంటి పిలుపు!

- అధికారులతో కలిసి సమన్వయంతో పనిచేయండి
- పంట, ఆస్తి నష్టాలను అంచనా వేయాలని ఆదేశం



**మాచర్ల: లక్ష్యం న్యూస్**

మొంథా తుపాను కారణంగా వరదల్లో నష్టపోయిన బాధితులకు అందించే సహాయక చర్యల్లో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు అండగా నిలవాలని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం ఆయన పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేస్తూ, ప్రస్తుతం తుపాను తెచ్చిన విపత్కర పరిస్థితులను అధిగమించడానికి అధికారులు, పార్టీ శ్రేణులు సమన్వయంతో బాధితుల కోసం కలిసి పనిచేయాలని కోరారు.నియోజకవర్గ పరిధిలో వరద మిగిల్చిన నష్టాన్ని అంచనా వేసేందుకు, ఆయా ప్రాంతాల్లో స్వయంగా పర్యటించి తగిన ప్రణాళికలను సిద్ధం చేయాలని ఆయన సూచించారు. రైతాంగానికి బాసటగా...ఇది రైతాంగానికి బాసటగా నిలవాల్సిన సమయమని ఎమ్మెల్యే జూలకంటి స్పష్టం చేశారు. పంట నష్టాన్ని కచ్చితంగా అంచనా వేసి, దానికి సంబంధించిన పూర్తి వివరాలను సేకరించాలని కూటమి శ్రేణులకు సూచించారు.మొత్తంగా, వరద బాధితులకు తక్షణ సహాయక చర్యలు అందించడంతో పాటు, ఆస్తి, పంట నష్టాలకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని విధిగా సేకరించి అందించాలని ఆయన ఆదేశించారు.

## మొంథా విపత్తును సమర్థంగా ఎదుర్కొందాం! వరద బాధితులకు అండగా నిలవాలి!

- రక్షణ గోడతో చంద్రవంక ముప్పుకు చెక్: ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి
- తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన
- అధికారులు, కూటమి శ్రేణులకు దిశానిర్దేశం
- పునరావాస కేంద్రాల ఏర్పాటుకు చర్యలు



**మాచర్ల: లక్ష్యం న్యూస్**

మొంథా తుపాను కారణంగా తలెత్తిన విపత్తును సమన్వయంతో, అత్యంత సమర్థంగా ఎదుర్కోవాలని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అధికారులను, కూటమి పార్టీల శ్రేణులను ఆదేశించారు. తుపాను ప్రభావంతో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ముంపునకు గురైన ప్రాంతాలను బుధవారం ఆయన స్వయంగా సందర్శించారు.యుద్ధ ప్రాతిపదికన అందించాల్సిన సహాయక చర్యలపై అక్కడికక్కడే సమీక్ష జరిపి, అధికారులకు తగు సూచనలు చేశారు. మెరుగైన సహాయం కోసం జిల్లా ఉన్నతాధికారులకు ఫోన్ ద్వారా పరిస్థితిని వివరించారు. పోలీసులు, విద్యుత్తు, మున్సిపల్, అగ్నిమాపక (ఫైర్), ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ, సహాయక చర్యలను వేగవంతం చేయాలని ఆదేశించారు.

### చంద్రవంక వరదపై ప్రత్యేక దృష్టి

ముంపు ప్రాంతాల్లోని బాధితులకు అన్ని రకాల సహాయక చర్యలు అందుతున్నాయని ఎమ్మెల్యే జూలకంటి మీడియాతో మాట్లాడుతూ స్పష్టం చేశారు. అవసరమైతే మరిన్ని పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి, అన్నివిధాలా ఆదుకుంటామని తెలిపారు. సహాయక చర్యల కోసం అధికారులు, కూటమి పార్టీల శ్రేణులు 24 గంటలు అందుబాటులో ఉన్నారని, ఏదైనా అవాంఛనీయ ఘటనలు జరిగినా లేదా సహాయం అవసరమైనా ప్రజలు తక్షణమే ట్రోల్ ఫ్రీ నెంబర్లకు సమాచారం అందించాలని కోరారు.

### రక్షణ గోడతో శాశ్వత పరిష్కారం

ఏటా తుపానుల సమయంలో చంద్రవంక వాగు వరద విపత్తు ఎంతో మందిపై తీవ్ర ప్రభావం చూపుతోందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం రక్షణ గోడ (ప్రొటెక్షన్ వాల్) నిర్మాణంపై ఇప్పటికే కూటమి ప్రభుత్వానికి అంచనాల ప్రణాళికను అందించామని, త్వరలో నిర్మాణానికి నిధులు కేటాయిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ వాల్ నిర్మాణంతో చంద్రవంక వాగు వరద ముంపునకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని నొక్కి చెప్పారు. అలాగే, జమ్మలమడకకు వెళ్లే రహదారిపై ఉన్న చంద్రవంక లో-లెవల్ బ్రిడ్జిని పునర్నిర్మించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.

?ఈ కార్యక్రమంలో మాచర్ల మున్సిపల్ కమిషనర్ వేణుబాబు, తహశీల్దార్ కిరణ్ కుమార్, చైర్మన్ మధార్ సాహెబ్, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ కొమెర దుర్గారావు, టీడీపీ సీనియర్ నాయకులు కజ్జం సైదయ్య, శశిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సాధారణ సేవలు కాదు.. విపత్కర సేవలే ముఖ్యం

- కనిపించని నాలుగో సింహమేరా పోలీస్
- తుఫాన్ లో కీలకంగా మారిన పోలీస్
- పోలీస్ శాఖలోనే కాదు ఇతర సేవలోనూ పోలీసులు
- ఆస్తి ప్రాణ నష్టం లేకుండా చర్యలు తీసుకోవడంలో జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ కీలకం

**బాపట్ల అక్టోబర్29 (లక్ష్యం న్యూస్)**

బాపట్ల జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ జిల్లా లో తానదైన శైలిలో పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు మరింత చేరువ అవుతున్నారు.జిల్లాలోని 25 మండలాల్లో,పట్టణాలలో నేరాల నియంత్రణకు జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ చేస్తున్న కృషి మంచి ఫలితాలను ఇస్తున్నాయి. మంథా తుఫాన్ నేపథ్యంలో జలాల్లో ఎక్కడ కూడా చిన్నపాటి ప్రమాదం జరగకుండా సిబ్బందిని నిద్రపోనియకుండా బాధ్యతతో విధులు నిర్వహించి ప్రాణ, ఆస్తి నష్టం లేకుండా నివారించారు. మూడు రోజులపాటు సిబ్బంది కంటి పై కునుకు లేకుండా, ఎస్పీ కూడా నిద్రపోకుండా ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించడం నుండి రహదారులపై పడిపోయిన చెట్లను తొలగించడం, విద్యుత్ స్తంభాలు కూలిపోతే విద్యుత్ శాఖ సిబ్బందితో కలిసి పని చేయడం, రహదారులపై రోడ్డు ప్రమాదాలు నివారించడానికి ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసి చిన్నపాటి రోడ్డు ప్రమాదాలు లేకుండా చేయడం,గండ్లు పడిన ప్రాంతాలలో సిబ్బందిని ఏర్పాటు చేసి ప్రజలకు ప్రాణ నష్టం లేకుండా చర్యలు తీసుకున్నారు.తుఫాన్ నేపథ్యంలో



ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మీడియా,సోషల్ మీడియా ద్వారా ప్రజలకు తెలియజేసి ఎంతో అవగాహన కల్పించారు.కంట్రోల్ రూమ్ కు సమాచారం వచ్చిన వెంటనే ఆయా ప్రాంతాల పోలీసులను అప్రమత్తం చేసి సమస్యలను పరీక్షించి శభాష్ బాపట్ల జిల్లా పోలీస్ అని నిరూపించారు.తుఫాన్ లాంటి కీలక సమయంలో తమ విధులు వారికే కాకుండా అన్ని శాఖల విధులు నిర్వహించే విధంగా జిల్లా ఎస్పీ పని చేసి ప్రజల మనస్సును గెలుచుకున్నారు.జిల్లా ఎస్పీ ఆదేశాలతో ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొని సమర్థవంతమైన సేవలు అందించామని,ఎప్పటికప్పుడు ఎస్పీ ఆదేశాలను అందుకుంటూ జిల్లాలో తుఫాన్ ప్రభావం తో ప్రమాదాలు,ప్రాణ, ఆస్తి, ఏ ఒక్కరికి చిన్నపాటి ప్రమాదం లేకుండా విధులు నిర్వహించామని అందుకు ఎంతో



సంతోషంగా ఉందని ఓ పోలీస్ అధికారి అన్నారు. సాధారణ పరిస్థితుల్లో విధులు నిర్వహించడమే కాకుండా విపత్కర పరిస్థితుల్లో కూడా ఎంతో బాధ్యతగా తమ చేత విధులు నిర్వహించి ప్రాణ నష్టం, రోడ్డు ప్రమాదాలు లేకుండా పని చేపించారని ఎంతో గర్వంగా ఉందన్నారు.కనిపించే మూడు సింహాలతో పాటు కనిపించని నాలుగో సింహమే పోలీస్ అనే విధానాన్ని బాపట్ల జిల్లా పోలీసులు నిరూపించారు.

## శిరిగిరిపాడు పునరావాస కేంద్రంలో ముమ్మర చర్యలు!

- వరద బాధితులకు అండగా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి
- వెల్దుర్తి మండలంలో మొంథా తుపాను బీభత్సం
- పది గ్రామాలకు స్తంభించిన రాకపోకలు
- పునరావాస కేంద్రంలో సౌకర్యాల పర్యవేక్షణ

**వెల్దుర్తి: లక్ష్యం న్యూస్**

వెల్దుర్తి మండల పరిధిలో మొంథా తుపాను బీభత్సం సృష్టించింది. కుండపోత వర్షాలకు వాగులు, వంకలు పొంగిపొర్లాయి. దీని ఫలితంగా దాదాపు 10 గ్రామాలకు రాకపోకలు పూర్తిగా స్తంభించాయి. ప్రజలకు ఎటువంటి ప్రాణనష్టం జరగకుండా, వారిని సురక్షిత ప్రాంతాలకు, పునరావాస కేంద్రాలకు తరలించాలని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి బుధవారం అధికారులను ఆదేశించారు. పునరావాస కేంద్రంలో పర్యటన ఎమ్మెల్యే



జూలకంటి శిరిగిరిపాడు చెరువు పరిధిలోని పరిసర గ్రామాలను సందర్శించి, పరిస్థితిని సమీక్షించారు. అనంతరం, శిరిగిరిపాడులోని జిల్లా పరిషత్ పాఠశాలలో



ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని ఆయన సందర్శించారు. అక్కడ కల్పిస్తున్న సౌకర్యాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు

## కావూరు వద్ద వర్షపు నీటిలో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించిన రూరల్ ఎస్సై అనిల్

**చిలకలూరిపేట అక్టోబర్ 29 లక్ష్యం న్యూస్**

మండలం లోని కావూరు గ్రామం సమీపంలో భారీ వర్షం కారణంగా రోడ్డుపై పెద్ద ఎత్తుననీరునిలిచిపోయింది. దీంతో ఆ మార్గంలో వాహనాల రాకపోకలు పూర్తిగా స్తంభించిపోయాయి.ఈ విషయం తెలుసుకున్న రూరల్ ఎస్సై అనిల్, తక్షణమే తమ సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. రోడ్డుపై పారుతున్న వర్షపు నీరు కారణంగా వాహనాలు ముందుకు కదలలేని పరిస్థితి ఏర్పడటంతో, ఎటువంటి ప్రమాదం జరగకుండా మరియు ట్రాఫిక్ జామ్ కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.ఎస్సై అనిల్ మరియు ఆయన సిబ్బంది చాకచక్యంగా వ్యవహరించి, వాహనాలను ఒక్కొక్కటిగా జాగ్రత్తలు పాటిస్తూ ముందుకు పంపించారు. ఈ క్రమబద్ధీకరణ వల్ల వాహనాలన్నీ ఎటువంటి ఇబ్బందులు



లేకుండా ముందుకు సాగగలిగాయి.ఆపద సమయంలో వెంటనే స్పందించి, తమ విధులను సక్రమంగా నిర్వర్తించిన



రూరల్ ఎస్సై అనిల్ మరియు సిబ్బందిపై స్థానికులు, వాహనదారులు ప్రశంసలు కురిపించారు.

## నందిగామలో నిత్యం పర్యవేక్షణలో ఎమ్మెల్యే సౌమ్య తోపాటు అధికార యంత్రాంగం



మొంథా తుఫాన్‌తో కూడిన భారీ వర్షాలు కారణంగా నందిగామ మండలంలో సంభవించిన అకాల వర్షాలు మరియు పొంగుతున్న వాగులను తంగిరాల సౌమ్య గ చందాపురం గ్రామం వద్ద నల్లవాగును పరిశీలించారు, ఈ నేపథ్యంలో నందిగామ పోలీస్ సిబ్బంది ఎక్కడికక్కడ పరిశీలిస్తూ, ఏసిపి తిలక్, అవసరం ఉన్న చోట సిబ్బందిని ఏర్పాటు చేసి, ఇటు రోడ్లపై వృక్షాలు పడడంతో సిఐ వై విల్ నాయుడు, ఎస్సై అభిమన్యు, ట్రైనింగ్ ఎస్ఐ సురేష్ చెట్లు తొలగించే వరకు అక్కడే పని చేస్తూ వాహనదారులకు రోడ్డు కు అంతరాయం లేకుండా పర్యవేక్షిస్తూ ఇటు ఎస్సై శాతకర్ణి వాగుల దగ్గర పోలీసు పర్యవేక్షణ చేస్తూ చందాపురం, రమణ కాలనీ వాగులు దగ్గర ఏఎస్ఐ రవికుమార్ నిత్యం అక్కడే ఉండి పరిశీలన చేస్తూ ప్రజలను, ఇటు వాహనదారులు సూచనలు అందిస్తూ తుఫాను వెళ్లే వరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఇటు రెవెన్యూ డివిజనల్ శాఖ ఆర్డిఓ బాలకృష్ణ రెవెన్యూ సిబ్బందిని నియమించి ప్రతి ఒక్క విషయం ఎప్పటికప్పుడు అధికారులకు అందించడానికి సిద్ధంగా ఉంచి ప్రజలను అప్రమత్తంగా చేయాలని సూచనలు ఇవ్వాలని ఏదైనా అవసరం అయితే వెంటనే అధికారులకు తెలియజేయాలని అవసరం ఉన్న చోట రెవెన్యూ అధికారులు అందరినీ ఎమ్మార్వో సురేష్ పర్యవేక్షణలో పునరవాస కేంద్రాల దగ్గర, పొర్లి ప్రవేశిస్తున్న వాగుల వద్ద పర్యవేక్షణ నిత్యం ఉన్నదని పేర్కొన్నారు. నందిగామ మున్సిపల్ అధికారి కమిషనర్ లోవరాజు, ఇట్స్ శానిటరీ ఇన్స్పెక్టర్, తుఫాన్ మొదలైన దగ్గర నుండి మున్సిపల్ సిబ్బంది అవసరం ఉన్న చోట పని చేస్తూ అక్కడే నిత్యం పర్యవేక్షణ కొనసాగుతుందని, తుఫాను వెళ్లే వరకు మున్సిపల్ సిబ్బంది త్రాగునీరుకు నీటికి ఎటువంటి ఇబ్బంది లేకుండా కొనసాగుతుందని ఎక్కడైనా ఇబ్బంది ఉంటే మున్సిపల్ అధికారులకు తెలియజేయవచ్చని పేర్కొన్నారు.

# మొందా తుఫాన్ పునరావాస కేంద్రాలలో వరద బాధితుల కోసం చేసిన ఏర్పాట్లు సంతృప్తి దాయకం..

### రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు & ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు

**బాపట్ల అక్టోబర్29 (లక్ష్యం న్యూస్)**

మొందా తుఫాన్ కారణంగా ప్రభావితమైన పలువురు మాజీ సైనికులను మాజీ సైనికుల కుటుంబ సభ్యుల ను మరియు మెంత తుఫాన్ కారణంగా ఏర్పాటు చేసిన పలు పునరావాస కేంద్రాలను కూడా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మరియు ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు సందర్శించారు. బాపట్ల మండలం కొండుబోట్లపాలెం గ్రామ పరిధిలో ఉధృతంగా ప్రవహిస్తున్న నాగరాజుకాలువ కట్ట మీద నివాసం ఉంటున్న మాజీ సైనికుడు మేకా ఏడుకొండల రావు కు స్వల్ప ఆస్తి నష్టం జరగటంతో రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర బాపట్ల అసోసియేషన్ సభ్యులతో కలిసి వెళ్లి బాధిత మాజీ సైనికుడు మేకా ఏడుకొండల రావు ను మరియు వారి కుటుంబ సభ్యుల ను పరామర్శించారు. తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ, వరద బాధితులకు ఏర్పాటు చేయబడిన పునరావాస కేంద్రాలలో అందిస్తున్న సౌకర్యాలు సంతృప్తి దాయకం అని కొనియాడారు. తుఫాన్ కారణంగా పునరావాస కేంద్రాలలో ఆశ్రయం పొందుతున్న



వరద బాధితులతో తాండ్ర మమేకమై వారికి అందుతున్న సౌకర్యాలు మరియు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై వాకబు చేశారు. పునరావాస కేంద్రాల లో అందిస్తున్న భోజన సదుపాయాలను, మంచినీటి సరఫరాను, వైద్య సదుపాయాలను ఎంపీటీసీ సభ్యులు మరియు రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర పరిశీలించారు. తుఫాన్ కారణంగా ఇబ్బంది పడుతున్న ప్రతి ఒక్కరూ పునరావాస కేంద్రాలలో ప్రభుత్వం అందిస్తున్న అద్భుతమైన సౌకర్యాలను వినియోగించుకోవాలి అని తెలియ జేశారు. బాపట్ల జిల్లా నల్లమోతు వారి పాలెం సెగ్మెంట్ లోని కొత్త నందాయ పాలెం మరియు నల్లమోతు వారి పాలెం గ్రామాల పంచాయతీ కార్యదర్శిలకు, పంచాయతీ మరియు సచివాలయాల సిబ్బందికి పలు సూచనలు సలహాలు అందించారు. పునరావాస కేంద్రాల ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు(DRDA) తో చర్చించి గ్రామస్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే విధంగా కృషి చేయాలని ఎంపీటీసీ సభ్యులు మరియు రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర కోరారు. తమ సమస్యలను తెలుసుకుంటూ, గ్రామాల్లోనూ మరియు పునరావాస కేంద్రాలలోను పర్యటించి సంతృప్తి కరంగా పరామర్శించిన ఎంపీటీసీ తాండ్రకు పలువురు గ్రామస్తులు మరియు మాజీ సైనికుల కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. నల్లమోతు వారి పాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రం లో 105 మంది మరియు కొత్త నందాయ పాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో 35 మంది వరద బాధితులు ఆశ్రయం పొందుతున్నట్లు ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు తెలియ జేశారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు (DRDA), వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి మురళి రెడ్డి, VRO లు, సచివాలయాల సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, డ్వాక్రా సంఘాల మహిళలు, పలువురు గ్రామస్తులు మరియు బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు చలికొండ వెంకట కృష్ణారావు, జాయింట్ సెక్రెటరీ పీటా సారధి, సీనియర్ మాజీ సైనికులు బోలగాని శ్రీనివాసరావు, రుక్మదరరావు మొదలగు మాజీ సైనికులు పాల్గొన్నారు.

# అప్రమత్తతతో ప్రమాదాలను నివారించాము..! సబ్ కలెక్టర్ సంజనా సిన్హా

### తూములూరు గ్రామంలో పునరావాస కేంద్రాన్ని పరిశీలించిన సబ్ కలెక్టర్

**కొల్లిపర అక్టోబర్ 29 (లక్ష్యం న్యూస్)**

మొంథా తుఫాన్ ప్రభావం కారణంగా మండలంలోని తూములూరు గ్రామంలో పునరావాస కేంద్రాన్ని పరిశీలించిన సబ్ కలెక్టర్ సంజనా సిన్హా, తుఫాన్ అర్ధరాత్రి 12 గంటల నుండి 1 గంట మధ్యలో ల్యాండ్ పాల్ అయ్యింది, తుఫాన్ తీరం దాటేముందు, తీరం దాటిన తరువాత ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉందన్నారు. కనుక మనం ముందే గ్రహించి వరద ప్రభావిత ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాము. ఈ పునరావాస కేంద్రాల్లో త్రాగునీరు, ఆహారం, చిన్న పిల్లలకు పాలు, బిస్కెట్లు, బ్రెడ్లు, నిద్ర పోవటానికి దుప్పట్లు, ఈదురు గాలులు వల్ల విద్యుత్ కు అంతరాయం కలిగినచో జనరేటర్ లు ఏర్పాటు చేయటం, ఆడవారికి, పిల్లకి ప్రత్యేకంగా బాత్రూము లు ఏర్పాటు చేయడం జరిగింది. రాత్రి విసినటువంటి ఈదురుగాలుల వల్ల మండలంలో అక్కడక్కడ కొన్ని చెట్లు విరిగి పడటం వల్ల రాకపోకలకు అంతరాయం కలిగింది. ఆ విధంగా నేలకొరిగిన చెట్లను జెసిబి ల సహాయంతో తొలగించడం జరిగింది. అదేవిధంగా విరిగిపడినచో వాటిని కూడా యుద్ధ ప్రాతిపదికన విద్యుత్ శాఖ అధికారులు సహాయంతో సరి చేయడం జరిగింది. ఈ తుఫాను వల్ల ఎక్కడైనా ఎటువంటి విపత్తు జరిగినది అని తెలిపిన వెంటనే పంచాయతీ సెక్రెటరీ, ఆర్ అండ్ బి అధికారులు విద్యుత్ శాఖ అధికారులు అక్కడికి వెళ్లి సమస్యను పరిష్కరించుట, కరెంటు కూడా త్వరగా వచ్చే



విధంగా చేయడం జరిగినది. ఇంకా కొన్ని ప్రాంతాలను కరెంటుకు సంబంధించినటువంటి పనులు జరగవలసి ఉంది, అవి కూడా త్వరగా పరిష్కరిస్తామని తెలిపారు. ఈ తుఫాను వల్ల రూరల్ మరియు అర్బన్ ఏరియాలలో ఎటువంటి ప్రాణ నష్టం సంభవించలేదన్నారు. అదేవిధంగా ప్రతి పునరావాస కేంద్రాల్లో మెడికల్ టీమ్స్ ను ఏర్పాటు చేశాం, PHC నుండి డాక్టర్ అందుబాటులో ఉన్నారు, ఆశ ANM అందుబాటులో ఉన్నారు. సాధారణంగా దగ్గు, జలుబు, జ్వరం వాతావరణ మార్పు వల్ల సంభవిస్తాయి, అలాగే గర్భవతులు, పసిపిల్లల తల్లులకు, పెద్దవారికి, షుగరు, బీపీ ఉన్నవారికి సంబంధించిన మందులు అందుబాటులో ఉంచామన్నారు.

మెడికల్ కు సంబంధించి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకున్నామన్నారు. మండలంలో తూములూరు, హనుమాన్ పాలెం గ్రామాల్లో విరిగిపడిన చెట్లను కూడా తొలగించడం జరుగుతుందని, అలాగే ఈరోజు సాయంత్రం కల్లా ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేయాలని, అదే విధంగా జిల్లా యంత్రాంగం, మండల



అధికారులు పనిచేస్తున్నారని చెప్పారు. పరిస్థితులను ఎప్పటికప్పుడు కంట్రోల్ రూమ్ ల ద్వారా తెలుసుకొని త్వరితగతిన సరి చేయగలిగాము కనుక తుఫాను వల్ల పెద్దగా నష్టం వాటిల్లలేదు అని అన్నారు. వాతావరణ పరిస్థితులు చక్కబడ్డాయని అధికారులు తెలియపరిచే వరకు ప్రజలు ఎవరు తమ తమ ఇళ్లకు వెళ్లొద్దని తెలిపారు. వాతావరణ పరిస్థితులు అనుకూలించే వరకు అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటారని సబ్ కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సిన్హా తో పాటు ఎంపీడీవో వి విజయలక్ష్మి, డిప్యూటీ ఎంపీడీవో సి హెచ్ భార్గవ్, తహసిల్దార్ జి సిద్ధార్థ్, స్పెషల్ ఆఫీసర్ జిల్లా మత్స్యశాఖ అధికారి కిరణ్ కుమార్, పశుసంవర్ధక శాఖ అధికారి ప్రభు కిషోర్, పంచాయతీరాజ్ ఏ ఈ అవుతూ సాంబిరెడ్డి, ఎలక్ట్రికల్ ఏఈ ప్రదీప్ కుమార్ , మండల వ్యవసాయ శాఖ అధికారి ఏ శ్రీనివాసరెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సుధాకర్, మండల విద్యాశాఖ అధికారి ఝాన్సీ లత, వీఆర్వో భాస్కర్, పంచాయతీ కార్యదర్శులు అలకనంద తదితరులు పాల్గొన్నారు.

# 'మొంథా' సృష్టి: మాచర్లలో ముంపు... ప్రజలకు అండగా తాసిల్దార్ కిరణ్ కుమార్ బృందం

**మాచర్ల: లక్ష్యం న్యూస్**

బంగాళాఖాతంలో ఏర్పడిన 'మొంథా' తుఫాను ప్రభావంతో గత రెండు రోజులుగా మాచర్ల పట్టణాన్ని భారీ వర్షాలు ముంచెత్తాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలకు పట్టణంలో జనజీవనం పూర్తిగా స్తంభించిపోయింది. లోతట్టు ప్రాంతాలు జలమయమై, పలు వార్డుల్లోని ఇళ్లలోకి నీరు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సహాయక చర్యల్లో తాసిల్దార్ బృందం వర్షాలు విపరీతంగా కురుస్తుండడంతో తలెత్తిన ఈ విపత్కర పరిస్థితిపై మాచర్ల తాసిల్దార్ కిరణ్ కుమార్ తక్షణమే స్పందించారు. ఆయన తన రెవెన్యూ సిబ్బంది, ఇతర అధికార బృందంతో కలిసి పట్టణంలో యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టారు. పట్టణంలోని 15వ వార్డుతో పాటు ఇతర ముంపు ప్రాంతాల్లోని సుమారు 50 గృహాల్లోకి వరద నీరు చేరింది. సమాచారం అందిన వెంటనే తాసిల్దార్ బృందం అక్కడికి చేరుకుని సహాయక చర్యలు ముమ్మరం చేసింది.వృద్ధులను సురక్షిత ప్రాంతాలకు తరలింపు: నీరు చేరిన ఇళ్లలోని వృద్ధులను, చిన్నారులను గుర్తించి, వారిని సురక్షితమైన ప్రదేశాలకు (పునరావాస కేంద్రాలకు) తరలించారు.

నీలిమ డీలక్స్ సమీపంలో పర్యటన: పట్టణంలో ప్రవహించే చంద్రవంక వాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో, నీలిమ



డీలక్స్ సమీపంలో నివసిస్తున్న వారిని తాసిల్దార్ స్వయంగా కలిసి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వరద ముప్పు ఉన్న నేపథ్యంలో ప్రజలు ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని వారికి భరోసా ఇచ్చారు.అత్యవసరాల పంపిణీ: ముంపు బాధితులకు తక్షణ సహాయంగా ఆహారం, తాగునీరు ప్యాకెట్లను అందజేశారు.

# మొంథా తుపాన్ ప్రభావంలోనూ వైద్య సేవలు నిరంతరం కొనసాగాలని

## ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆదేశం



**నందిగామ, బుధవారం అక్టోబర్29 (లక్ష్యం న్యూస్)**

మొంథా తుపాన్ ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో నందిగామ పట్టణంలోని డివిఆర్ ఏరియా హాస్పిటల్‌ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య బుధవారం నాడు సందర్శించారు.ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య హాస్పిటల్‌లో రోగులకు అందుతున్న వైద్య సేవలను, సిబ్బంది పనితీరును పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. భారీ వర్షాల దృష్ట్యా రోగులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా పూర్తిస్థాయి వైద్య సదుపాయాలు, అవసరమైన ఔషధ నిల్వలు, అత్యవసర సిబ్బంది విధులు సమర్థవంతంగా నిర్వహించాలంటూ వైద్య అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.తుపాన్ ప్రభావిత ప్రాంతాల నుండి ఆసుపత్రికి తరలింపబడే బాధితులకు వెంటనే చికిత్స అందించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, ఎటువంటి ఆలస్యం లేకుండా వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే సౌమ్య పేర్కొన్నారు.అలాగే తుపాన్ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని విద్యుత్, నీటి సరఫరా మరియు శానిటేషన్ సేవలను నిరంతరం కొనసాగించేందుకు సంబంధిత శాఖలతో సమన్వయం కలిగి పనిచేయాలని సూచించారు. హాస్పిటల్ సందర్శనలో హాస్పిటల్ కమిటీ చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి,మున్సిపల్ అధికారులు, వైద్య సిబ్బంది, కూటమి నాయకులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ జిల్లా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (డిసిపి) శ్రీ కె ఎం. మహేశ్వర రాజు, (ఐపీఎస్.)



తుఫాన్ నేపథ్యంలో నందిగామలో పర్యటించి, లోతట్టు ప్రాంతాలను పరివేక్షించారు. అధికారుల్ని అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమం లో హెడ్ కానిస్టేబుల్ దాస్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# నందిగామ నుండి రామన్నపేట వైపు రాకపోకలు బంద్

### రమణ కాలనీ వద్ద వాగు ఉప్పొంగటంతో అధికారులు అప్రమత్తం చేశారు ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దు:



**నందిగామ అక్టోబర్29 (లక్ష్యం న్యూస్)**

ప్రభుత్వవిప్, ఎమ్ ఎల్ ఏ తంగిరాల సౌమ్య,ఆర్డీవో బాలకృష్ణ,ఎమ్మార్వో సురేష్ బాబు మున్సిపల్ కమిషనర్ లోవరాజు, ఏచురి రాము మొంథా తుఫాను తీరం దాటడంతో, ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని నందిగామ పోలీసులు మరియు అధికారులు కోరారు. ముందస్తు చర్యల్లో భాగంగా తుఫాను ప్రభావిత ప్రాంతాలను పరిశీలిస్తూ, అవసరమైన వారిని పునరావాస కేంద్రాలకు ఏర్పాటు చేశామన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.


# గణపవరం పునరావాస కేంద్రంలో అన్నదానం చేస్తున్న డా. వద్దే ం పూడి పవన్

రాజుపాలెం మండలం గణపవరం గ్రామంలో తుఫాన్ ప్రభావానికి గురైన పలు కాలనీలకు వెళ్లి ప్రజలను పరామర్శించిన సత్తెనపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ వడ్డెంపూడి పవన్ కుమార్ లక్ష్యం,రాజుపాలెం.– మండలంలోని గణపవరం గ్రామంలో వర్షాలు కారణంగా ఇబ్బందిపడుతున జంగాల కాలనీవాసులు కు పునరావాసం ఏర్పాట్లపై అధికారులతో మాట్లాడారు అలానే గ్రామంలోని పరిస్థితిల పై ఎమ్మార్వో వీఆర్వో ఎండిఓ ఏఈ మరియు



పంచాయతీ సెక్రటరీలతో చర్చించి గ్రామంలో ఎటువంటి అసౌకర్యానికి తావు ఇవ్వద్దని ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు అలానే పునరావాస కేంద్రాల్లో ఉన్న ప్రజలకు బోజన సదుపాయాలను ఏర్పాటు చేసిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# తుఫాన్ తర్వాత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: డాక్టర్ శ్రావణి



**కొల్లిపర అక్టోబర్ 29 (లక్ష్యం న్యూస్)**

తుఫాన్ తర్వాత ప్రజలు ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని మండలంలోని ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి డాక్టర్ శ్రావణి అన్నారు. వర్షం తరువాత ప్రజలు కాచి చల్లార్చిన నీటిని మాత్రమే త్రాగాలని వేడి వేడి ఆహార పదార్థములు మాత్రమే భుజించాలని,ఇంటి పరిసర ప్రాంతాల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. ఎవరైనా అస్వస్థకు గురైన వెంటనే ఆరోగ్య సిబ్బందికి తెలియజేయాలని లేదా మండల ఆరోగ్య కేంద్రానికి వచ్చిన వెంటనే చికిత్స ఉచితంగా పొందవచ్చు అన్నారు. చిన్నారులు,గర్భిణీ స్త్రీలు ఎంతో అప్రమత్తంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్స్ లు, ANM నర్సులు, ఆషా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, యూనిట్ అధికారి తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్ర నాయిబ్రాహ్మణ సంఘం

## రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ గా మరియు ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు గా డి వి. నాగేశ్వరరావు ని నియమకం



తెలుగు రాష్ట్ర నాయిబ్రాహ్మణ సంఘం ( రి.నెం : 170/2017 ) రాష్ట్ర అధ్యక్షులు ఆకునూరు సుబ్బారావు కు ధన్యవాదములు తెలుపుతూనమ్మకం సంఘ కోసం తనవంతు అభివృద్ధి కి కృషి చేస్తానని తెలిపిన డి వి నాగేశ్వరరావు.

# నందిగామ మొంథా తుపాను గురించి ఆర్డీవో, ఏ సీ పి తిలక్



మొంథా తుపాన్ నందిగామ నియోజకవర్గంలో 11 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది..ఇంతా వర్షపాతం నమోదు కావటం వలన రోడ్డుల మీదకు వర్షపు రావడంతో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశాము..నందిగామ నియోజకవర్గం మొత్తం 7 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశాము..ముంపు ప్రాంతాల్లో ఉన్న ప్రజలను ఇప్పటికే పునరావాస కేంద్రాలకు వారికి కావాల్సిన సదుపాయాలు ఏర్పాటు చేశాము..అత్యవసరం అయితే తప్ప ప్రజలు బయటకు రావద్దని ఆర్డీవో బాలకృష్ణ తెలిపారు..నందిగామ ఏసిపి తిలక్ మాట్లాడుతూ...ఆస్తి నష్టం ప్రాణ నష్టం జరగకూడదని మూడు రోజుల నుంచి ప్రజలకు అవగాహన కల్పించాము.ప్రతి గ్రామ సచివాలయంలో కానిస్టేబుల్ ను సమాచారం కోసం ఉంచామని ఏసిపి తిలక్ అన్నారు.ఎలాంటి ప్రమాదాలు జరగకుండా నియోజకవర్గంలో ఉన్న ప్లెక్సీలు సాద్యం అయినంతవరకు తీసివేయడం జరిగింది.మొంథా తుపాను ఎక్కువుగా ఉండే ప్రాంతానికి భారీగా లోడ్ తో వెళ్ళే లారీలను నిలుపుదల చేసి వారికి కావాల్సిన సౌకర్యాలు ఏర్పాటు చేశాము. డివిజన్ లో ఉన్న జాతీయ రహదారి 65 మీద 6 హైవే పెట్రోలింగ్ వాహనాలను పరివేక్షణ కోసం ఏర్పాటు చేయడం జరిగిందని నందిగామ ఏసిపి తిలక్ తెలిపారు.

# రూరల్ సీఐసుబ్బానాయుడుమానవత్వం

## వరద బాధితులకు మధ్యాహ్న భోజన సదుపాయం







**చిలకలూరిపేట అక్టోబర్ 29 లక్ష్యం న్యూస్**

తుఫాను ప్రభావంతో మండలంలోని పసుమర్రు గ్రామంలోని పలు కాలనీలు వరద నీటితో పూర్తిగా మునిగిపోవడంతో, నిరాశ్రయులైన బాధితులను అధికారులు సమీపంలోని హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన వసతి కేంద్రానికి తరలించారు.ఈ నేపథ్యంలో, చిలకలూరిపేట రూరల్ సీఐ సుబ్బానాయుడు మానవతా దృక్పథంతో స్పందించారు. వసతి కేంద్రానికి చేరుకుని, వరద బాధితులను స్వయంగా పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. అంతేకాకుండా, బాధితులకు తక్షణ సహాయం అందించే ఉద్దేశంతో, మధ్యాహ్నం భోజన సదుపాయాన్ని తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేశారు.ఈ విపత్కర పరిస్థితుల్లో పోలీసు అధికారి చూపిన చొరవ, సహాయానికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. సీఐ సుబ్బానాయుడు సేవలను వారు ప్రత్యేకంగా అభినందించారు.

# మొంథా తుపాను బీభత్సం

## విద్యుత్ సిబ్బంది అప్రమత్తం వేగంగా పునరుద్ధరణ పనులు పూర్తి

## మంచి మనసు చాటుకున్న: కొనకల రవి కిరణ్



**చెరుకుపల్లి అక్టోబర్ 29( లక్ష్యం న్యూస్):-**

మొంథా తుఫాను ప్రభావంతో రేపల్లె నియోజకవర్గంలోని రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ & స్టాంప్ శాఖ మంత్రివర్యులు శ్రీ అనగాని సత్యప్రసాద్ గారి ఆదేశానుసారం అనగాని శివప్రసాద్ గారి సూచనలతో పంచాయతీలోని గ్రామాలలో తుఫాను కారణంగా ఒరిగిన చెట్లను విద్యుత్ స్తంభాలను యుద్ధ ప్రాతిపదికన కొనకాల రవి కిరణ్ గారు ప్రజలకు ఇబ్బంది లేకుండా రెవిన్యూ, విద్యుత్, పంచాయతీ శాఖల అధికారుల సమన్వయంతో విద్యుత్ స్తంభాలను పునరుద్ధించినారు బలుసులపాలెం గ్రామ పంచాయతీ తుఫాన్ భాదితులకు భోజనం ఏర్పాటు చేసి తుఫాను కూడా లెక్క చేయకుండా ఏ సమయంలోనైనా ప్రజలకు అండగా ఉంటానని కొనకాల రవి గారు తెలియజేసియున్నారు.

## మోందా తుఫాన్ వరద బాధితులకు అల్పాహారం పంపిణీ చేసినబీజేపీ నాయకులు



**యడ్లపాడు అక్టోబర్ 29 లక్ష్యం న్యూస్**

మోందా తుఫాన్ వరదల వలన ఎడ్లపాడు మండలం లింగరావుపాలెం గ్రామంలో లోతట్టు ప్రాంతమైన జగనన్న లేఅవుట్ లో వరద భారీగా చేరింది అక్కడ నివసిస్తున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులుకు గురి అయ్యి ఇబ్బందులు పడుతున్నారు. వారికి బీజేపీ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో పండ్లు, బిస్కెట్ లు, వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ రెవిన్యూ అధికారి అనూష ప్రత్యేక శ్రద్ధాతో భవిష్యత్ లో ఇటువంటి ఇబ్బందులు రాకుండా ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళతానని వారికీ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం లో బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు తులాబందుల సత్యనారాయణ,మండల ప్రధాన కార్యదర్శి దాట్ల వెంకటేశ్వరరాజు, బీజేవైఎం అధ్యక్షులు మల్లా. కోటేశ్వరరావు, SC మోర్చా అధ్యక్షులు బందెల శ్రీనివాసరావు, నక్క వెంకట దుర్గ, కొండా సాంబశివరావు చక్క ఆంజనేయులు, రావూరి సుబ్బారావు, టీడీపీ పార్టీ నాయకులు తోకల రాజేష్ మొదలగు వారు పాల్గొన్నారు.

## అధికారుల అనుమతి వచ్చేవరకు ఇళ్లకు వెళ్లొద్దు :

## ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్







**కొల్లిపర అక్టోబర్ 29 (లక్ష్యం న్యూస్)**

మండలం తూములూరు గ్రామంలో వరద కు దెబ్బ తిన్న పొలాలు సందర్శించి, తదనంతరం జెడ్పీ హైస్కూల్లోని ఉన్న పునరావాస కేంద్రాన్ని పరిశీలించారు. అక్కడ ఆశ్రయం పొందుతున్న ప్రజల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వారికి ఆహారం, వైద్య సేవలు, వసతులు సక్రమంగా అందుతున్నాయా లేదని స్వయంగా ఆరా తీశారు. వర్షాలు తగ్గినప్పటికీ, అధికారుల నుండి అనుమతి వచ్చేవరకు ఇళ్లకు వెళ్లొద్దని తెలిపారు. అలాగే పునరావాస కేంద్రం లో ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ తో పాటు పార్టీ నాయకులు చాగంటి సుబ్బారెడ్డి, కొల్లి కోటిరెడ్డి, సుధాకర్ రెడ్డి, నారాయణరెడ్డి, కొల్లిపర నాయకులు మండల ప్రెసిడెంట్ భీమవరపు చిన కోటి రెడ్డి, దుగ్గిరాల మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వంగ సాంబిరెడ్డి, కంచర్ల అమృత రాజు, షేక్ రఫీ, కేశన పోతురాజు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులను ఆదుకోవటానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది: జిల్లా ఇన్చార్జి మంత్రి పార్థసారథి



**బాపట్ల అక్టోబర్29(లక్ష్యం న్యూస్)**

బాపట్ల, తుఫాను ప్రభావం వల్ల నష్టపోయిన రైతులను ప్రజలను ఆదుకోవ డానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాష్ట్ర సమాచార, గృహ నిర్మాణశాఖ మంత్రి మరియు జిల్లా ఇన్ ఛార్జి మంత్రి శ్రీ కొలుసు పార్థసారథి అన్నారు. బుధవారం బాపట్ల నియోజకవర్గంలో తుఫాను వల్ల దెబ్బతిన్న వరి, మిర్చి పొలాలను రాష్ట్ర సమాచార, గృహ నిర్మాణశాఖ మంత్రి కోలుసు పార్థసారథి మరియు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సమాచార, గృహ నిర్మాణశాఖ మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో తుఫాను ప్రభావాన్ని 36 గంటలముందు నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి ఆర్.టి.జి.ఎస్ ద్వారా నియోజకవర్గ స్థాయి మండల స్థాయిలో పర్యవేక్షించారని ఆయన చెప్పారు. తుఫాను కొంతమేర ప్రజలను నష్టపరిచి నప్పటికీ ఎక్కడ కూడా ప్రాణనష్టం, ఆస్తి నష్టం జరగలేదని మంత్రి చెప్పారు. తుఫాను తీవ్రత తగ్గిపోయిందని నష్టపోయిన రైతుల పంట వివరాల అంచనాలు తయారు చేయవలసిందిగా వ్యవసాయశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశామని ఆయన చెప్పారు. తుఫాను ప్రభావం వల్ల పడిపోయిన విద్యుత్ స్తంభాలను ఈరోజు సాయంత్రంలోగా వాటి స్థానంలో కొత్త స్తంభాలను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకున్నామని ఆయన చెప్పారు. తుఫాను వల్ల దెబ్బతిన్న వ్యవసాయ పంటలు ఉద్యాన పంటల రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన చెప్పారు. తుఫాన్ వల్ల నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపారం పరిహారం అందించ డానికి చర్యలు తీసుకుంటామని ఆయన ఈ సందర్భం గా చెప్పారు. తుఫాను వల్ల దెబ్బ తిన్న గృహాల యజమాను లకు నష్ట పరిహారం అందించాలని ఆయన చెప్పారు. వ్యవసాయ, ఉద్యానవన పంటల నష్టాలను అంచనా వేయడానికి అధికార బృందాలను పంపిస్తామని ఆయన చెప్పారు. తుఫాను ప్రభావం వల్ల దెబ్బతిన్న వ్యవసాయ ఉద్యానవన రైతుల వివరాలను తయారు చేయాలని ఆయన చెప్పారు. అడివి పల్లిపాలెం గ్రామంలో మత్స్యకారులకు అవసరమైన గృహ నిర్మాణాలు మంజూరు చేయడానికి చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. ఇప్పటికే సొంత స్థలాలు కలిగిన మత్స్యకారులకు వెంటనే గృహాలు మంజూరు చేస్తామని మంత్రి చెప్పారు. నివాస స్థలాలు లేని మత్స్యకారులకు భూముల సర్వే చేపట్టి నివాస స్థల పట్టాలు మంజూరు చేస్తామని ఆయన చెప్పారు. పట్టాలు మంజూరు చేసిన తర్వాత మత్స్యకారులకు పి.ఎం.ఏ.వై 2.0 పథకం క్రింద గృహాలు మంజూరు చేస్తామని ఆయన చెప్పారు. అడవిపల్లెపాలెంగ్రామంలో ప్రజలకు త్రాగునీటి సరఫరా చేయడానికి చర్యలు తీసుకుంటా మని ఈ సందర్భంగా మంత్రి చెప్పారు. అనంతరం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి శ్రీ గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో తుఫాను ప్రభావం వల్ల నష్టపోయిన రైతులను ఆదుకుంటామని ఆయన చెప్పారు. రాష్ట్రంలో తుఫాన్ వల్ల ప్రజలకు జరిగిన విద్యుత్ అంతరా యాన్ని సాయంత్రం లోగా పునరుద్ధరణ చేస్తామని ఆయన చెప్పారు. జిల్లాలో తుఫాను వల్ల 100 విద్యుత్ స్తంభాలు విరిగి పోయాయాని వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయడానికి చర్యలు చేపట్టామన్నారు. అద్దంకి గుండ్లకమ్మ నదిలో నీటిని విడుదల చేయడానికి ముగ్గురు సిబ్బంది ప్రాజెక్టు వద్దకు వెళ్లారని ప్రమాదవ శాత్తు గేట్లలో ఇరుక్కుపోయారని ఆయన చెప్పారు. ఎలాంటి ఇబ్బంది లేకుండా ముగ్గురు సిబ్బందిని గుండ్లకమ్మ ప్రాజెక్ట్ గేట్ల నుండి వారిని బయటికి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. ఎక్కడ కూడా ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని మంత్రి చెప్పారు. బాపట్ల నియోజకవర్గంలోని పాండురంగాపురం, అడవిపల్లెపాలెం గ్రామంలో మంత్రులు రైతులతో మాట్లాడారు. పంటలు నష్టపోయిన వరి మరియు మిర్చి రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల రెవిన్యూ డివిజనల్ అధికారి పి. గ్లోరియా, బాపట్ల తాసిల్దార్ సలీమా తదితరులు పాల్గొన్నారు.

# పేదల పొట్ట కొట్టిన పెను తుఫాన్

**గుంటూరు అక్టోబర్ 29 లక్ష్యం ప్రతినిధి**

పెను తుఫాన్ పేదల పాలిట శాపమైంది. రెక్కాడితే డొక్కాడని పేదల పాలిట దయ్యమైంది.నిత్యం రోజువారి కూలీలతో బ్రతుకు వెల్లదీసే పేదలకు, పస్తులు ఉండే పరిస్థితి కల్పించింది. రోజువారి కూలీలపై ఆధారపడే పేదలకు, మూడు రోజుల నుంచి పెను తుఫాన్ తో, పనులు కరువై పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. గుంటూరు జిల్లాతో పాటు యావత్తు ప్రాంతమంతా పేదలు, పనులు లేక విలవిలడే పరిస్థితి ఏర్పడింది. ఈనెల 27 నుంచి పెను తుఫాన్ నేపథ్యంలో, రోజువారీ కూలీల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. నిత్యం రెక్కాడితే డొక్కాడని పేదలకు ఉపాధి కరువైంది. మూడు రోజులపాటు ఏకధాటిగా కురిసిన వర్షాలతో పనులు లేక, పొట్టకూటి కోసం అలమడించారు .. ముఖ్యంగా గుంటూరు నగరంలోని బేల్దారి ,ఇతరత్రా పనులు చేసే కూలీలు, మరీ ముఖ్యంగా భవన నిర్మాణ కార్మికులు, పెయింటర్లుప్లంబర్లు కార్పెంటర్లు ,డెలివర్లు,మట్టి, ఇసుక, రవణా కార్మికులు రోజువారి కూలీ పనులు లేక పస్తులు ఉండాల్సి వచ్చింది. ఇక వలస కూలీల పరిస్థితి మరింత దయనీయంగా మారింది. మూడు రోజుల నుంచి కురుస్తున్న తుఫాన్ వర్షాలతో వారికి ఉపాధి కరువైంది. చేతిలో చిల్లి గవ్వలేక,నిత్యవసర సరుకులు లేక, పొట్టకూటి కోసం విలవిల్లాడారు. అలాగే వీధి వ్యాపారులు, ఏకధాటిగా కురుస్తున్న వర్షాలతో వ్యాపారాలు లేక ,ఉపాధి కోల్పోయి వీధిన పడ్డారు. మూడు రోజులపాటు కొనసాగిన తుఫాన్ వర్షాల పరిస్థితితో వారి పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. కుటుంబాలకు రోజువారి కూలీతో జీవనం గడుపుకునే వారి పరిస్థితి దారుణం అయింది .ఇంట్లో నిత్యవసర సరుకులు కొనుగోలుకు కూడా డబ్బులు కరువై పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. తుఫాన్ ప్రభావంతో. ఏర్పడిన ఈ పరిస్థితి ఎవరికి చెప్పుకోలేక, కన్నీళ్ళ పర్యంతం అవుతున్నారు. కుటుంబానికి నిత్యవసరంగా. అవసరమైన సరుకులు సమకూర్చలేక మనోవేదనకు గురవుతున్నారు. తమ పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని వాపోతున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే పిల్లాపాపలతో మరింత అద్వాన



పరిస్థితిని ఎదుర్కోవాల్సి వస్తుందని, ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం తమకు ఏమైనా సాయం చేస్తుందేమోనని ఆశగా ఎదురుచూస్తున్నారుఅలాగే. ఇల్లు, కూడు, గూడు కోల్పోయిన వారు పురవాసాల కేంద్రాల్లోతమకు తాత్కాలికంగా వసతి కల్పించినప్పటికీ, రేపటి రోజు తాము కుటుంబాన్ని పోషించుకునే స్థాయికి రావాలని ఆకాంక్షిస్తున్నారు. ప్రభుత్వం కూడా తమకు నిత్యావసర సరుకులు ఇతరత్రా ఆదుకోవాలని అభ్యర్థిస్తున్నారు. తమ కడుపుకోతను అధికారులు, ప్రభుత్వం గుర్తించాలని కోరుకుంటున్నారు.

# మొంథా తుఫాను బీభత్సం: మాచర్లలో జనజీవనం స్తంభన, పంట పొలాల జలమయం







**మాచర్ల: లక్ష్యం న్యూస్**

బంగాళాఖాతంలో ఏర్పడిన 'మొంథా' తుఫాను ప్రభావంతో మాచర్ల పట్టణాన్ని భారీ వర్షాలు ముంచెత్తాయి. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు పట్టణంలోని అనేక లోతట్టు ప్రాంతాలు పూర్తిగా జలమయమయ్యాయి. ఈ అనూహ్య వాతావరణ మార్పులతో జనజీవనం పూర్తిగా స్తంభించింది. వరద నీటితో అతలాకుతలం పట్టణం పై ఎత్తు ప్రాంతాల నుంచి వర్షపు నీరు భారీ ప్రవాహంతో తరలిరావడంతో 13వ, 15వ వార్డులు సహా రైల్వే రోడ్డులో సుమారు మూడు అడుగుల మేర నీరు పారింది. దీంతో రహదారులు చెరువులను తలపించాయి. ప్రధాన రహదారిపై నీరు నిలిచిపోవడంతో వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొన్నారు.

**చంద్రవంక చాప్టాపై భారీ వరద:** సమీపంలోని చంద్రవంక చాప్టాపై వరద నీరు ఉధృతంగా ప్రవహించడంతో పరిసర పలు గ్రామాలకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి.

**ప్రాంతాల మునక:** ముఖ్యంగా నీలిమా థియేటర్ ఏరియా చుట్టుపక్కల ప్రాంతాలు పూర్తిగా నీట మునిగిపోయాయి.

**రైతులకు తీరని నష్టం:** పొలాల్లో చేరిన వరద ఈ ఏడాది అధిక వర్షాలు కురవడంతో అంతంత మాత్రంగా ఉన్న పంటలకు ఈ మొంథా తుఫాను గట్టి దెబ్బ కొట్టింది. భారీగా వరద నీరు పొలాల్లోకి ప్రవహించడంతో...

**ప్రత్తి, మిర్చి పొలాలకు నష్టం:** మొన్నటి వరకు కోత దశకు వచ్చిన ప్రత్తి, మిర్చి పంటలు పూర్తిగా నీట మునిగి భారీ నష్టం వాటిల్లింది.

**రైతుల ఆవేదన:** వరద ఉధృతికి పొలాలు కొట్టుకుపోయి పెట్టుబడి కూడా దక్కే పరిస్థితి లేకపోవడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.క్షేత్రస్థాయిలో తహసీల్దార్ పర్యటన, సహాయ చర్యలు పరిస్థితి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, తహసీల్దార్ బి. కిరణ్ కుమార్ అప్రమత్తమై వెంటనే తన సిబ్బందితో కలిసి ముంపు ప్రాంతాలను సందర్శించారు. పరిస్థితిని సమీక్షించి యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టారు.

**పునరావాస కేంద్రం ఏర్పాటు:** తీవ్రంగా ముంపునకు గురైన నీలిమా థియేటర్ ఏరియా ప్రజల కోసం వెంటనే పునరావాస కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.

**భోజన ఏర్పాట్లు:** పునరావాస కేంద్రంలోని బాధితులకు తహసీల్దార్ ఆధ్వర్యంలో భోజన ఏర్పాట్లు చేయించారు.

**నియంత్రణ కేంద్రం (కంట్రోల్ పాయింట్):** వర్షం ధాటికి ఏవైనా ఇబ్బందికర సమస్యలు ఎదురైతే తక్షణమే కంట్రోల్ పాయింట్‌కు సమాచారం అందించాలని ఆయన పట్టణ ప్రజలను కోరారు.

తుఫాను ప్రభావం పూర్తిగా తగ్గే వరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుండి బయటకు రావద్దని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.

# తుఫాన్ పునరావాస కేంద్రాలను సందర్శించిన జిల్లా మలేరియా అధికారి

**తెనాలి అక్టోబర్29(లక్ష్యంన్యూస్)**

మండలంలోని కొలకలూరు, నందివెలుగు, అత్తోట, తూములూరు, తెనాలి పట్టణంలో గల వివిధ తుఫాన్ పునరావాస కేంద్రాలను జిల్లా మలేరియా అధికారి తలాటం మురలీకృష్ణ సుబ్బరాయణం సందర్శించి అక్కడ ప్రజలకు తగు ఆరోగ్య సూచనలు చేశారు. తుఫాన్ అనంతరము ప్రజలు ఆరోగ్యము పట్ల అప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలని, వేడి ఆహార పదార్థాలను మాత్రమే భుజించాలని బజారులో లభించే ఆహార పదార్థాలను తినరాదని తెలిపారు. కలుషిత నీరు ఆహారము వలన వాంతులు విరోచనాలు, టైఫాయిడ్, కలరా ,తదితర వ్యాధులు వ్యాప్తి చెందుతాయని కనుక ప్రజల అప్రమత్తంగా ఉండాలని కోరారు. వర్షము కారణంగా మన ఇంటి లోపల ఇంటి బయట వర్షపు నీళ్లు నిలిచే ప్రమాదం ఉందని, ఈ నీటి నిల్వల వల్ల దోమలు సంతతిని పెంచుకొని మలేరియా డెంగ్యూ ,చికెన్ గునియా, మెదడువాపు, బోదకాలు వంటి వ్యాధులు వ్యాపించడానికి అవకాశం కలుగుతుందని కనుక ప్రజలు ఇంటి లోపల ఇంటి బయట ప్రస్తుతం ఉన్న అన్ని నీటి నిల్వలను తొలగించుకొని పరిశు భ్రముగా ఉంచుకోవాలని కోరారు. దోమల బారిన పడకుండా దోమతెరలు వాడుకకోవాలని కోరారు. ఎవరికైనా ఏదైనా అనారోగ్య సమస్య ఏర్పడిన సమీప పట్టణ ఆరోగ్య కేంద్రాలలో గాని ప్రభుత్వ ఆసుపత్రి నందు గాని సంప్రదించి తగు పరీక్షలు మందులను ఉచితంగా పొందవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో తెనాలి డివిజన్ సహాయ మలేరియా అధికారి చిరసాని ప్రభాకర్ రెడ్డి,తెనాలి పట్టణ



సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్,గ్రామీణ సబ్ యూనిట్ అధికారి వంగల పున్నారెడ్డి , ఆరోగ్య విస్తరణాధికారి అందెబాలచంద్రమౌళి, జిల్లా సబ్ యూనిట్ అధికారి సూదశివగణేష్, పర్యవేక్షకులు దాసరి మల్లేశ్వరరావు, ఆరోగ్య కార్యకర్త నవీన్ ,వార్డు హెల్త్ సెక్రటరీలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాసరావు తోటలో ముంతా తుఫాన్ బాధితులకు ఉచితంగా ఆహారం పంపిణీ

**గుంటూరు అక్టోబర్ 29(లక్ష్యం న్యూస్)::**

ముంతా తుఫాన్ సందర్భంగా గత రెండు రోజులుగా ప్రజలు ఎంతో ఇబ్బంది పడుతున్నారు.. ఈరోజు గుంటూరు నగరంలో శ్రీనివాసరావుపేట లో తుఫాన్ బాధితులకు స్థానిక టిడిపి నాయకులు మాజీ మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ సుభాని గారి నాయకత్వంలో ముంతా తుఫాన్ బాధితులకు ఉచితంగా ఆహారం పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి దర్శనపు శ్రీనివాస్ పాల్గొని.. ప్రజలు ధైర్యంగా ఉండాలని తుఫాన్ బాధితులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని.. రాష్ట్రంలో ఎక్కడ కూడా ఇంత పెద్ద విపత్తు జరిగిన ప్రాణ నష్టం జరగకుండా.. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ .. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ ముగ్గురు కలిసి ఎంతో ఐక్యతతో ఈ విపత్తును ఎదుర్కొన్నారు.. భారత ప్రధాని నరేంద్ర మోడీ గారు స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి ఫోన్ చేసి ముంతా తుఫాన్ ఎఫెక్ట్ ఆంధ్ర ప్రదేశ్ మీద ఎలా ఉందని తెలుసుకోవడం జరిగినది ప్రజలపై పాలకులకు ఎంత శ్రద్ధ ఉన్నదో దీన్ని బట్టి అర్థమవుతుందని.. దర్శనపు శ్రీనివాస్ తెలిపారు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గాని పవన్ కళ్యాణ్ గాని రాత్రంతా మేల్కొని తన కార్యాలయాల నుండి అధికారులను ప్రజలను సన్నద్ధం చేస్తూ.. ప్రజలకు కరెంటు గాని మంచినీరు గాని భోజనాలు కానీ అందజేయాలని.. అదేవిధంగా ఎక్కడ ఎక్కడ అయితే వరద తీవ్రత ఎక్కువగా ఉంటుందో సముద్ర తీర ప్రాంతాలలో గాని నదీతీర ప్రాంతాలలో గాని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో.. కూటమి ప్రభుత్వం సరళీకృతం అయింది.. అని దర్శనపు శ్రీనివాస్ తెలిపారు.. భవిష్యత్తులో ప్రజా అవసరాల నిమిత్తం.. కూటమి ప్రభుత్వం కలిసి ముందుకెళ్లాలని.. అదేవిధంగా ప్రజలు ఎవరు కూడా భయపడద్దని.. మీ అందరికీ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ అండగా ఉంటారని



తెలిపారు.. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు.. ముంత తుఫాన్ బాధితులకు అండగా ఉండాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ పిలుపునిచ్చారని దర్శనపు శ్రీనివాస్ మీడియాకి తెలిపారు.. గుంటూరు నగరం శ్రీనివాసరావుపేటలో బాధితులకు ఆహార పంపిణీలో.. బిజెపి పార్టీ జిల్లా నాయకులు అప్పిశెట్టి రంగా .. జనసేన జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ల హరి .. బిజెపి పార్టీ జిల్లా కార్యదర్శి విమలాదేవి బిజెపి మహిళా మోర్చా నాయకురాలు ఏలూరు లక్ష్మీ గుంటూరు నగరంలో 22 వార్డులో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు.. జనసేన నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P. and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO